నమ్మకమైన పాత దంపుడుబియ్యం మరబియ్యంనకు
శ్రీవిజయరైస్‌కంపెనీ
గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్ నెం.704

Regd No M 11 8

వంపుటం 48 సంచిక 355

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

శనివారం 31-3-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2

గోవానుంచి పోర్చుగీసు ఖైదీలను తరలించాలని ప్రభుత్వనిర్ణయం

అక్కడ మామూలు పరిస్థితి ఏర్పడేవరకూ వారిని బారకాసులలో బంధిస్తామని శ్రీ నెహ్రూ ప్రకటన

పరిపాలనను అప్రతిష్ఠపాలు చేసేందుకు కొందరుదుష్ప్రచారంసాగిస్తున్నట్లుప్రధానివెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 30 :

గోవాలో మామూలుపరిస్థితులు తిరిగి నెలకొనడం విషయంలో జాప్యం చేసుకోకుండా వుండేనిమిత్తం పోర్చుగీసు ఖైదీలను గోవానుంచి తరలించి మరోచోట బారకాసులలో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో వెల్లడించారు. ఈ పని పూర్తికాగానే, భారతసైన్యంలో అక్కడ మిగిలివున్న భాగాన్ని ఉపసంహరించివేస్తామని తెలియజేశారు.

శ్రీ హెచ్. సి. మాథుర్‌మరో ఇద్దరు సమాచారం తెలుసుకోడానికి తెచ్చిన ప్రతిపాదనకు సమాధానంగా శ్రీ నెహ్రూ ఇంకా ఇలా చెప్పారు.

"పోర్చుగీసు పరిపాలనా వ్యవస్థలో మన్నికతో సంబంధం కలిగి లాభించిన వారు కొందరు గోవాలో వున్నారు. వీరు భారత పరిపాలనలో గల లోపాలను గురించి కథలు, వదంతులు, అక్కడ ప్రచురితం వున్న భారత అధికారులపద్ద ప్రచారం చేస్తూ వుంటారు. అలా ప్రభుత్వం చెవినపడ్డ ప్రతి కథ గురించి తదాత్మ్యత్వ యోచించి లోపాలుంటే సవరించుకోవడం జరిగింది. కాని ఈ ప్రచారం చేసేవారు పోర్చుగీసు పాలన అనుసన్నంత అధ్వాన్నంగాదని వక్రచెప్ప ప్రయత్నిస్తున్నారు. వీరేం చెప్పదలచుకున్నారో చెప్పేందుకు మొదటి పారిగా స్వేచ్ఛ లభించింది. కొందరు మమ్మల్ని."

"గోవాలో చర్చి అధిపతి మార్పును పూర్తించడంలేదు. ఆయన పోర్చుగీసు జాతీయుడు. ఆయన పలుసుబడి వర్గాలలో ఇతర సభ్యులపైన చాలా వున్నది."

"గోవాలో నిరుద్యోగం, పరిపాలన గురించి పత్రికలలో పడిన వార్తలు చదివాను. సైనిక గవర్నరుతో వచ్చిన అభిప్రాయ భేదాలవల్ల పౌర పరిపాలనాధికారి శ్రీ పరోవ్లా, మరో ఇద్దరు, వెళ్ళిపోయారనడం సరికాదు. మొదటలో లేదుమందిఅధికారులను పంపించాం ఉదా: ఒక తాలూకాకంటెదానికి 7గురు ఉన్నతపోలీసు అధికారులు, ఒక ఇన్‌స్పెక్టరు జనరల్, 6 గురు పోలీసు సూపరింటెండెంట్లను పంపాం. అక్కడ విధి నిర్వహణ వగైరాలలో ఇంతేసంఖ్య అవసరపడ మనిపించింది అందుకని వీరి సంఖ్య తగ్గించాం. ఇప్పుడు ముగ్గురు పలసరు ఉన్నతోద్యోగులు మాత్రమే వున్నారు."

"గోవాలో ప్రభుత్వం స్వపరిపాలనాధికారాన్ని కలిగివుంటుంది. మొదట్లోనే కాస్తవాలు బయపగా మార్చి చేయడం తగదు. కొన్ని మార్పులతప్పని సరి అయినా, తతిమా విక్రమంగా కావచ్చు."

"గోవాలో పోర్చుగీసు పైనికులను విడుదల చేశాం. కొన్ని పంస్థలు మూతపడ్డాయి. వాటిలో ఒకటి తిరిగి తెరిచారు. నిరుద్యోగులలో చాలామందికి తిరిగి జీవనోపాధి లభించింది. వుద్యోగ సాధక కార్యాలయం తెరిచారు."

"ఆరేడు లక్షల జనాభా సంగతి మాకేందుకు 6 వేల మంది అధికారులున్నారు. ప్రభుత్వ వ్యవస్థను పరిపిడ్డి క్రమబద్ధం చేస్తున్నపుడు అనవసరపైన కొందరు పనులు కోల్పోక తప్పలేదు అయినా ప్రత్యామ్నాయ వుపాధి మార్గం కల్పించడం గురించి శ్రద్ధ వహిస్తూనే వున్నాం."

న్యూఢిల్లీ, మార్చి 29 : పత్రికలకు ధర-పుట పద్ధతి తెలదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఇక ఆ విషయంలో ఏ చర్యకు తీసుకోదలచినా కష్టంగానే కన్పిస్తోందని కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ నేడు రాజ్యసభలో శ్రీ గురుపాద్ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో అణుశక్తి కేంద్రం

పరిషత్సభ్యుల అభ్యర్థన: పరిశీలిస్తామని మంత్రి హామీ

హైదరాబాదు మార్చి 29 : ఆంధ్రప్రదేశ్‌లో అణుశక్తి కేంద్రాన్ని నెలకొల్పాలని నేడు శాసన పరిషత్తులో పలువురు సభ్యులు సూచించారు.

అనుబంధపు పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ డి. వి. సుబ్బారావు (స్వ) విద్యుచ్ఛక్తి విషయంలో మన రాష్ట్రం చాలా వెనుకబడివున్నదని, ఎక్కడో కొల్పదలచుకున్న అణుశక్తి కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో పెట్టేటట్లుగా రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సిఫార్సుచేయాలని మన అవసరాలకదీ కొంతి దోహదకారి కాగలదని చెప్పారు.

శ్రీ శాస్త్రి చేసిన ఈ సూచనను పలువురు సభ్యులు సమర్థిస్తూ మాట్లాడారు.

ఆర్థికమంత్రి శ్రీ కోనా ప్రభాకరరెడ్డి తమ సమాధానంలో సభ్యులు చేసిన సూచనను పరిశీలించి, ప్రభుత్వం దానిని పరిశీలిస్తుందని హామీ యిచ్చారు.



లుక్సెంబర్గ్ పార్లమెంటు ప్రతినిధివర్గం మొన్న 27వ ఢిల్లీ వచ్చినప్పుడు లోక్‌సభాపతి శ్రీ అనంతశయనం వ్యాగతం చెప్పారు. ఈ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ జీ. ఫాస్‌నిలో ప్రక్కనే వున్నారు.

రూర్కెలా ఫ్యాక్టరీలో ఉత్పత్తి చాలా తక్కువ

స్వరణ్ సింగ్ అసంతృప్తి: భిలాయ్ ఉత్పత్తి ప్రమాణం అధిగమించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 30 :

రూర్కెలా ఉక్కు కర్మాగారంలో అయ్యే ఉత్పత్తి, చేయగల్గిందానికంటే చాలా తక్కువని, కర్మాగారంపని అసంతృప్తికరంగా వున్నదని ఉక్కు, ఇంధన, గనుల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు అన్నారు.

తిరిగి ఏర్పాటుచేయబడిన ఇనుము-ఉక్కు సలహామండలి ప్రథమ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ స్వరణ్ సింగ్ పైవిధంగా అన్నారు.

రూర్కెలా ఉక్కు కర్మాగారంలో పని బాగా జరిగేట్లు దూరం చేయడం ఎలాంటి మార్గాన్ని మంత్రి సూచించలేదు. కాని రూర్కెలా ఫ్యాక్టరీ దురదృష్టాన్ని అధిగమించలేదని భయపడుతున్నానన్నారు.

భిలై ఉక్కు కర్మాగారంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి సాధించబడిందని, 1962 జనవరిలో ఉత్పత్తి అవ్వాన్ని దాటిందని, తొలిసారి 83 వేల టన్నుల యినుపదిమ్మలు ఉత్పత్తి చేయబడినవి వుంటే 85000 టన్నుల ఇనుపదిమ్మలు ఉత్పత్తి చేయడమైనదని, జనవరిలో రూర్కెలా కర్మాగారంలో అయిన వుత్పత్తి 88600 టన్నుల ఇనుపదిమ్మలే వని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

దుర్గాపూర్ కర్మాగారం బాగా పని చేస్తున్నదని, గత జనవరిలో 52 వేల టన్నుల ఇనుపదిమ్మలు ఉత్పత్తి చేయబడినవని అన్నారు

శ్రీ స్వరణ్ సింగ్ ఇంకా ఇలా అన్నారు. ప్రభుత్వరంగంలోని మూడు కర్మాగారాల్లో 10 లక్షల టన్నులు ఉత్పత్తి చేసే దశకు భిలై కర్మాగార నిర్మాణం మూర్తియు పూర్తయింది. భిలై కర్మాగార విస్తరణకు రష్యా నిపుణులు రూపొందించిన చిత్తుపటమును 1961 సంవత్సరంలో ప్రభుత్వము అంగీకరించింది. కర్మాగార విస్తరణ పని తొలిదశ ప్రారంభమైంది.

రూర్కెలా ఉక్కు కర్మాగార విస్తరణకు "హిందూస్తాన్ స్టీల్ కేంద్ర సంస్థ" తయారుచేసిన నివేదిక పరిశీలించబడుతున్నది. కొత్తవిన్న యంత్రాలు, యాంత్రికపరికరాలకు కొందరు కోరదగినవి. ఈ ఏడాది ద్వితీయార్థములో చాలావరకు యంత్రాలకు యంత్రపరికరాలకు ఆర్డర్లు ఇవ్వబడుతవి.

తనిఖీ కేంద్రాల సమస్య ప్రధాన ప్రతిబంధకం

అణ్వాస్త్ర పరీక్షల నిషేధ చర్చలపై అమెరికా అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్, మార్చి 30 :

"అమెరికా రష్యాదేశాలమధ్య అణ్వస్త్రపాటవ పరీక్షల నిలుపుదల కొరకు ఒప్పందం యేర్పడకపోడానికి అట్టి సందిగ్ధ జరుగుతున్న చర్చలలో ప్రతిష్టంభన యేర్పడడానికి కారణం రష్యా తనిఖీ కేంద్రాల నిర్మాణ షర్తులకు అంగీకరించకపోడమే" ననే అభిప్రాయాన్ని శ్రీ కెనెడీ నిన్న వెలిబుచ్చారు

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రాచ్య పాశ్చాత్య వర్గాలమధ్య సంధి కుదుర్చకండా యీ 'తనిఖీ' సమస్య అడ్డుపడుతున్నదని శ్రీ కెనెడీ పేర్కొన్నారు. అమెరికా వాతావరణంలో అణ్వస్త్ర పాటవపరీక్షలను ప్రారంభించడానికి పెట్టిన గడువు త్వరలోనే పూర్తికానున్నందున తాము ఖచ్చితమైన ఒక సంధి యీలోగానే సాధ్యమైనంత త్వరలో ఏర్పడాలని కోరుతున్నామని, అట్టి ఒడంబడికకు సంసిద్ధంగా వున్నామని అధ్యక్షులు శ్రీ కెనెడీ తెలియజేశారు.

ఐతే ప్రపంచానికి ఫలాని ఒడంబడికలు మాత్రాలు అక్కరలా ఆమలు జరుగుతున్నాయి అని తెలియడానికి వీలు లేని సంధికి తాము ఒప్పుకోలేమని మాడా శ్రీ కెనెడీ స్పష్టంచేశారు. ఈ తనిఖీ కేంద్ర నిర్మాణంవల్ల రష్యా తన గుట్టు తెలిసిపోతుందేమోనని భయపడ పక్కరలేదు రష్యా సరిహద్దులపై పౌనఃపుణ్యమైన ఆకాశ కేంద్రాలు పౌనఃపుణ్య పర్యవేక్షణలో నే వుండొచ్చును అనిమాడా శ్రీ కెనెడీ చెప్పారు.

దేశవ్యాప్తంగా టెలివిజను ప్రసారం కాబడ్డ పత్రికాగోష్ఠి ఆయుధ నిషేధం పరిస్థితులను వ్యవహారాలను ఆయన సంగ్రహంగా సమీక్షించారు. ఆ తర్వాత ఇదే విషయాలపై ఆయన ప్రకటన పూర్తి పాఠాన్ని వైట్ హౌస్ ప్రకటించింది.

17 రాజ్యాల సమావేశంనుంచి తిరిగి వచ్చిన అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్‌తో వైట్ హౌస్‌లో సమాలోచన చేసిన తరువాతనే శ్రీ కెనెడీ పై అభిప్రాయాలను వెలిబుచ్చారు 'ఇంతవరకూ జెనీవాలో స్పష్టంగా తెలిసి నవిషయం రష్యా ఎలాంటి తనిఖీ నిర్మాణ ప్రక్రియలకు అంగీకరించ నిరాకరిస్తున్నదన్న విషయం మాత్రమే నన్నారు శ్రీ కెనెడీ

వైట్‌హౌస్ విడుదలచేసిన ప్రకటనలో శ్రీ కెనెడీ ఇలా అన్నారు "ప్రపంచంలో అనేకచోట్ల ఒక అంతర్జాతీయ వ్యవస్థ అణ్వాయుధ నిరోధ పనిచేసే కొన్ని ఘోరంపాలను కనిపెట్టే పరిశోధనాలయాలు నిర్వహణలో ఫలానిచోట ఘోరంపం సంధినించింది అని తెలియగానే అది సహజమైనదో అణ్వస్త్ర పేలుడో తనిఖీ చేసే అధికారం కొంతమేరకు ఆ వ్యవస్థకు వుండాలి" ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తమ గోష్ఠిలో శ్రీ కెనెడీ అమెరికాకి ఎన్నడూ దురాక్రమణచేయాలనే ఉద్దేశంగాని యుద్ధనివారణదర్శన పేరిట అట్టి పనులకు పూనుకోనే విధానంగాని లేదు" అన్నారు

కాని కొన్నిపరిస్థితుల్లో అమెరికాయే ముందుగా రష్యాతో అణ్వస్త్ర యుద్ధంలో తలపడుతుందని చెప్పారేమని అడుగగా శ్రీ కెనెడీ ఇలా అన్నారు "అప్పటిప్రకటనలో అమెరికాయే తనంతట తాను దురాక్రమణకు పూనుకొంటుందనే అర్థంలేదు. అది రావాలన్న ఉద్దేశంతో కూడా ఆ ప్రకటన జరుగలేదు ఆ వ్యాఖ్యానం పశ్చిమవిరోధాన దృష్టిలో పెట్టుకుని చేసినది ఒక వేళ రష్యాగనుక పశ్చిమవిరోధాపై పాధారణయుద్ధరీతి శాలను ఆయుధాలను ఉపయోగించి దండెత్తిన్నప్పటికీ, అమెరికా అందుకు బదలా తన శక్తి వంతమైన ఆయుధాలతో చెబుతుందనిమాత్రమే ఆ ప్రకటనలో ఉద్దేశం

"ఐతే రాయన్ను సెలాఖరుకు పసిఫిక్ సముద్రంలో అమెరికా అణ్వస్త్రపరీక్షా పరంపరను కొనసాగించగలదనే మాట నిష్పందేహమా నా?" అని ప్రశ్న చేయగా "లేదు. కేం మా కృషి కొనసాగించాలనే ప్రయత్నిస్తాము' అని శ్రీ కెనెడీ జవాబిచ్చారు.

కాప్రా, మార్చి 29 : ఇరాక్ నాకా దళ అధికారులు ఒక అమెరికన్ నౌకను పట్టుకున్నారు. ఫారో అనే రేవుపద్ద ఒక ఇరాక్ నౌక దెబ్బతిని, 10 మంది నావికులు ప్రాణాలు కోల్పోవడానికి ఈ అమెరికన్ నౌక కెప్టెన్, చోదకుడు కారణం.

ఇప్పట్లో బెంగుళూరు పోవడం లేదు

శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాదు, మార్చి 30:— మైసూరు రాష్ట్రంలో విశాల ప్రాతిపదికపై అన్నివర్గాలకు ప్రాతినిధ్యముండే మంత్రివర్గ నిర్మాణ విషయంలో తొడ్పడేందుకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి యిప్పుడు బెంగుళూరుకు పోవడములేదు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశము జరుగుతున్న యీ సమయంలో తాను బెంగుళూరుకు పోదలచలేదని శ్రీ రెడ్డి నేటి ఉదయం పత్రికావిలేఖరులకు చెప్పారు.

(శాసనసభ సమావేశము ఏప్రిల్ 1వ తేదీవరకు జరుగుతుంది)

"ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీ వెళ్లుతున్నాను అక్కడ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తదితర మిత్రులను కలుసుకుంటాను. నేను బెంగుళూరికి వెళ్లడం ప్రయోజనకరంగా వుంటుందని భావించబడితే తప్పకుండా వెళ్లుతాను" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

శ్రీ రెడ్డి ఏప్రిల్ 7వ తేదీ హైదరాబాదుకు తిరిగివచ్చి, మరుసటిదినమే విజయవాడకు వెళ్లి అక్కడ రెండు రోజులు వుంటారని తెలుస్తోంది.

ఒకటి రెండు రోజుల్లో శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్ నుండి బెంగుళూరికి పోవచ్చునని, మైసూరు రాష్ట్ర (మంత్రివర్గం ఏర్పాటు విషయం)లో ఏర్పడిన ప్రస్తుత పరిస్థితిలో సహాయపడేందుకు కాంగ్రెసు అధ్యక్షులు బెంగుళూరు వెళ్లాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభిమతమని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కొంతి ఈ నెల 26వ తేదీన ఢిల్లీలో పత్రికలవారికి చెప్పారు.

పత్రికా రచయితలకు మరో వేతన సంఘం

న్యూఢిల్లీ, మార్చి 30. పత్రికా రచయితలకు మరో వేతనసంఘాన్ని నియమించడానికి తగినంత కారణం కన్పిస్తున్నదని, కేంద్రప్రభుత్వ కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబీదాలీ నేడు లోక్‌సభలో చెప్పారు.

రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 30 రాజ్యసభ ఇవాళ నిరవధికంగా వాయిదా పడింది.

భారతసేన కాపలా

పాకిస్తానీ అతిక్రమణల విషయమై ఆందోళన వద్దని శ్రీ మీనన్ హామీ

దినజ్‌పూర్ సంఘటనవివరాలు: లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 29 :

పశ్చిమ దినజ్‌పూర్ (ప. బెంగాల్) ప్రాంతంలోని భారతగ్రామీణులను తూర్పుపాకిస్తాన్ రైఫిల్ దళాలవారుతరిమివేస్తున్నారని వెలువడిన వార్తల ఎడల ఆందోళనను ప్రకటించిన లోక్‌సభా సభ్యులకు ఆ ప్రాంతాల రక్షణకు అక్కడ భారత సైన్యాలు ఉన్నాయని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

సిలైటీ పోలీసుస్టేషన్ ప్రాంతంలో పాకిస్తానీలు ఒక పెద్దభాగాన్ని బలవంతంగా ఆక్రమించారని పశ్చిమ బెంగాల్ ఆంతరంగికశాఖామంత్రివెల్లడించినవిషయం పై ప్రతిపక్షసభ్యులు వాయిదా తీర్మానం ప్రవేశపెట్టాలని కోరగా సభాపతి నిరాకరించారు.

దినజ్‌పూర్ ప్రాంతంలో జరిగిన సంఘటన వివరాల వందశేస్తూ భారత విదేశీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి ఇలా అన్నారు.

మార్చి పదకొండవతేదీన కొందరు భారత గ్రామీణులు భారతప్రాంతంలో మట్టి త్రవ్వుతుండగా కొందరు పాకిస్తానీలు సరిహద్దుదాటి వచ్చి అందు కభ్యంతరం చెప్పారు. కొంతి చర్చ తరువాతి తాము త్రవ్వుతున్నది భారతి ప్రాంతంలోనే అని భారతీయులు పాకిస్తానీలకు ఋజువుచేశారు. అందుమీదట పాకిస్తానీలు వెనుకకు వెళ్లిపోయారు కొద్దిరోజులతరువాత పాకిస్తానీలు పాకిస్తానీ పోయి పోలీసులను వెంటబెట్టుకొనివచ్చి త్రివ్వకం సాగిస్తున్న భారతీయులచే, బలవంతంగా పని మానిపించారు ఆ సమయంలో భారత పోలీసులక్కడికివచ్చి పాకిస్తానీ పోలీసులను పంపివేశారు.

మార్చి 18వ తేదీన పాకిస్తానీలు దాదాపు 200 మంది గల తూర్పుపాకిస్తాన్ రైఫిల్ దళాన్ని వెంటబెట్టుకొని మళ్ళీ వచ్చారు వెంటనే భారత పోలీసులు పాకిస్తానీ పోలీసులతో సంప్రతించి, సమావేశంవిచ్చాటు చేయమని కోరారు. మార్చి 28వ తేదీన సమావేశం జరగాలని రైఫిల్ దళాధికారికి భారతపోలీసుసూపరింటెండెంట్ తంతి పంపించారు' అని మంత్రి వివరించారు.

భారతీయులను త్రివ్వవద్దని చెప్పి పాకిస్తానీ పోలీసులుతమవైపు గుంటలు త్రివ్వుతున్నారని మంత్రి అన్నారు.

పై సంఘటనలలో భారత ప్రాంతమేదీ పాక్ ఆక్రమణకు లోనుకాలేదనీ సంఘటనల విషయమై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పాకిస్తాన్‌కు నిరసన పంపిందనీ మంత్రి వివరించారు.

భారత ప్రాంతంలో ప్రవేశించిన పాకిస్తానీల నరెస్ట్ చేయరాదాఅని ప్రశ్నించగా నిబంధనలప్రకారం ఉభయ అధికారుల సమావేశం జరుపాలనీ, ఎన్నిసార్లు సమావేశం జరుపుడామని అర్థించినా పాక్ మండి సమాధానం లేదనీ మంత్రి అన్నారు.

పాకిస్తానీలు తమవైపున గుంటలు త్రవ్వుతున్నట్లు తెలిసే ఆ విషయాన్ని రక్షణశాఖకు తెలియపరచాలిఅని శ్రీ మహావీర్ త్యాగి సూచించగా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ 'ఈ చర్చలో నేను జోక్యం కలిగించుకోవాలనుకోవటం లేదు. అయితే ఆ ప్రాంతంలో భారతసేన లున్నాయనిమాత్రం చెప్తున్నాను' అన్నారు

లేవండి పారా లేవండి-మీటింగయి పోయింది.

'భారతచైనాప్రధానులసమావేశ అవకాశం ఇప్పట్లో లేదు'

నెహ్రూ ప్రకటన: సరిహద్దు సమస్యపై ముందుకు సాగలేనందుకు విచారం

న్యూఢిల్లీ, మార్చి 30.

సరిహద్దు సమస్యపై ఉభయ దేశాల అధికార ప్రతినిధివర్గాల నివేదికలను పరిశీలించేందుకు భారత-చైనా ప్రధానుల సమావేశానికి యిప్పట్లో అవకాశము లేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

సరిహద్దు సమస్య పరిష్కారవిషయంలో ఏవిూ అభివృద్ధి సాధించబడలేదని చెప్పటకు విచారిస్తున్నాను. అని శ్రీ నెహ్రూ లోక్‌సభలో శ్రీ హెచ్. వీ. మథూర్‌కు సమాధాన మిచ్చారు శ్రీ హెచ్.వీ.మథూరూ వేసిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ సమస్యను మధ్యవర్తి తీర్పుకు పంపాలనే విషయాన్ని సభకు బయట ఆనకున్నారు కాని వాటి తెలిసినంతవరకు సరిహద్దు వివాదాన్ని మధ్యవర్తిత్వ తీర్పుకుపంపే ప్రతిపాదనేదీ లేదన్నారు. అంతకు ముందు విదేశీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ శ్రీ మథూరుకు సమాధానమిస్తూ, సరిహద్దు వివాద పరిష్కారానికై భారత-చైనా ప్రధానుల సమావేశం ఏర్పాటుకు ఏలాంటి ప్రయత్నము జరగలేదన్నారు. ఉభయ దేశాల మిత్రులుగా బర్మా మాజీప్రధాని ఈ సరిహద్దు వివాద పరిష్కారపు విషయంలో సహజంగా జోక్యం కలిగించుకోవాలని ఈ విషయమై తాను కలగజేసుకుంటానని ఆయన చెప్పలేదన్నారు.

బర్మా మాజీప్రధాని ఎలాటి సూచనగాని, ప్రతిపాదనగాని చేయలేదని ప్రధాని నెహ్రూ శ్రీ మథూరీకు చెప్పారు.

కనుపడుటలేదు

గని గ్రామములో యుండే పోయపాటి పెద్దసుబ్బారెడ్డి కుమారుడు బాలనాగిరెడ్డి 25-3-62 వ అనుసించడము లేదు. ఆ మనిషి 24 సంవత్సరాలు, పల్లటి ఛాయ. 5'-6" ఎత్తు. తెలుపు పులి మర్చు, తెలుపు పంచ కట్టుకొనివాడు. లావుపాటి పెదవులు, క్రాపు కలవాడు.

బాబూ— మీ తల్లితండ్రులు వీకొరకు అన్న ఆహారాదులు వదలివేశారు.

మీ అన్నలు వీకొరకు బాధపడుచున్నారు.

అయ్యా, పై కనుపడ్డిన మనిషిని యీ క్రింది అడ్రసుప్రకారం మా స్థలమునకు రప్పించినయెడల 150/- బహుమానముతో వారిని సత్కరిస్తాము

తోయపాటి పెద్దసుబ్బారెడ్డి, గని గ్రామం,
గని పోస్టు, నంద్యాల తాలూకా, కర్నూలు జిల్లా.



6-4-62
ఆంధ్రసచిత్రవారపత్రిక
ఉగాది సంచిక
ప్రత్యేక ఆకర్షణలు
● ఫిలిం బాలట్
● రాగమాలిక-కథ —శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి
● క్యూ —శ్రీ క్రొవ్విడి లక్ష్మన్న
● నేటి మనసినిమాలు—వ్యానరచనపోటిఫలితాలు
● యువ రచయితలకు ఒక ప్రత్యేక ప్రకటన
● జీవితం నేర్పిన పాఠాలు—డా॥ ఆర్. వి. మజుందార్
● మరొక సరికొత్త శీర్షిక ప్రారంభం
ఇంకా ఇతర శీర్షికలు, కథలు, వ్యాసాలు వగైరా.
వెల 25 నయాపైసలు.

ది రాయలసీమ మిల్సు లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు & ఫ్యాక్టరీ
రాయనగరు, ఆదవాని పోస్టు (కర్నూలు జిల్లా)

1956వ సంవత్సరపు కంపెనీస్ అక్టు 412 సెక్షన్ ప్రకారము నోటీసు

వాటాదారులందరికీ,

కంపెనీ, "రాయలసీమ ఏజన్సీస్" వారిని కంపెనీ మ్యూనేజింగు ఏజంట్లుగా, వారితో అగ్రిమెంటు చేసికొన్న తేదీలగాయితు 5 సంవత్సరముల పర్యంతము కంపెనీస్ అక్టుయొక్క 349 మరియు 350 సెక్షన్లప్రకారము, కంపెనీ వ్యవహారాయములో ఈ దిగువ చూపబడిన రీతిగా కమీషను పొందుటకు, కంపెనీస్ అక్టుయొక్క 326 వ సెక్షను వసరించి నియమించవలసినదిగా భారత ప్రభుత్వమును కోరనున్నట్లుగా నోటీసు యివ్వడమైనది.

(1) మొదటి 10 లక్షలకు గాని అందలి భాగమునకుగాని 10%
(2) తరువాత 10 లక్షలకుగాని అందలి భాగమునకుగాని 9%
(3) తరువాత 10 లక్షలకుగాని అందలి భాగమునకుగాని 8%
(4) తరువాత 10 లక్షలకుగాని అందలి భాగమునకుగాని 7%
(5) తరువాత 10 లక్షలకుగాని అందలి భాగమునకుగాని 6%
(6) తరువాత 25 లక్షలకుగాని అందలి భాగమునకుగాని 5½%
(7) తరువాత 25 లక్షలకుగాని అందలి భాగమునకుగాని 5%
(8) కోటి దాటిన తరువాత 4%

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల అనుమతిని
ఫార్ ది రాయలసీమ మిల్సు లిమిటెడ్,
యం. సోమప్ప,
చైర్మన్.

ఆదవాని
29-3-1962

తూర్పు & ఆగ్నేయ రైల్వేలు

శ్రీనగర్‌కు తగ్గింపు తిరుగు ప్రయాణం టిక్కెట్లు :—

ఈ దిగువ తెలుపబడిన స్టేషన్లనుండి శ్రీనగర్‌కు సరాసరి యాత్రకై తగ్గింపుధరలలో I, II మరియు III వ తరగతి రైల్-కం-రోడ్ రిటర్న్ టిక్కెట్లు 1962 ఏప్రిల్ 1 నుండి అక్టోబర్ 31 వరకు ఇవ్వబడును

కలకత్తాలోని హౌరా, సీల్దా మరియు సిటీ బుక్కింగు ఆఫీసులు మరియు హౌరా, అసన్‌సోల్, దన్‌బాద్, హాజారీబాగ్ రోడ్, గయ, రాంచీ రోడ్, భాగల్‌పూర్, టాటానగర్, రైపూర్, కట్టక్ మరియు బాల్టేరు

రైల్‌ద్వారా తగ్గింపుధరల వివరము: I మరియు II వ తరగతులకు 1-1/3 సింగిల్ జర్నీ ఫేర్ను మరియు III వ తరగతికి 1½ సింగిల్ జర్నీ ఫేర్‌లను 3 సంవత్సరములకు పైగాను 12 సంలకు తక్కువ వయస్సుగల పిల్లలకు తగ్గింపు ధరలలో అర్ధచార్జీతో గూడ దిగువ తెలుపబడిన రిటర్న్ రోడ్ జర్నీ ఫేర్లు

రోడ్డు భాగము : పఠాన్‌కోట్ మరియు శ్రీనగర్ మధ్యరోడ్డు జర్నీకి ప్యాసింజరు ఒకరికి రు. 27లు. 3 సంవత్సరములు పైగాను 12 సంవత్సరాలకులోబడిన వయస్సుగల పిల్లలకు కూడ అదే చార్జీ అనగా రు. 27 వసూలు చేయబడును

రిటర్న్ జర్నీ ప్రయాణికులు తాము తిరిగివచ్చు సమయమున తమ రిటర్న్ టిక్కెట్లు పగములను తాము తిరిగి వచ్చుటకై ప్రయాణము సాగించు స్టేషనుపద్ద చూపి బుక్కింగు కిటికీవద్దగల రైల్వేవారిచేతగాని లేక ఆ రైల్వేస్టేషన్ గేట్ వద్దగాని చూపి దానిపై వారి సంతకం చేసికొనవలెను. ప్రయాణికులుకూడ యీ పని తామే స్వయంగా చేసికొనవచ్చును. అట్లు సంతకం చేసికొనని రిటర్న్ అక్షలతో ప్రయాణముచేయువారు మరుతలలో తెలుపబడు రీతిగ అదనపుచార్జీలు చెల్లింపవలసియుండును.

రిజర్వేషన్ : మరతుల వసుసరించి రిజర్వేషన్ ముందుగా చేసికొనుటకు అంగీకరింపబడును

ప్రయాణము మధ్య ఆగుట : తిరుగు ప్రయాణమందే మధ్య ఆగుట కంగీకరించుటకు సమ్మతింపబడును గాని, తొలిప్రయాణమందు సమ్మతింపబడదు.

సీటును లేక బెర్తులను రిజర్వుచేసికొని నపుడు, ఈ టిక్కెట్లు ఒసగబడిన తేదీనుండి గాని లేక తొలిప్రయాణము తేదీనుండిగాని 3 నెలలవరకు మాత్రమే ఈ టిక్కెట్లు చెల్లగలవు.

పూర్తి వివరములను చీఫ్ కమర్షియల్ మేనేజరు పెండెంటు, తూర్పు రైల్వే 3 కొయిలఘాట్ వీధి, కలకత్తా నుండి, మరియు ఆగ్నేయ రైల్వే. రంజిస్టేడియం కలకత్తా, మరియు సిటీబుక్కింగు ఆఫీసులలోని మాప్రకై జర్నలుండియు, ఆయా స్టేషన్‌మాస్టర్ల వద్దనుండియు పొందవచ్చును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు,
ఆగ్నేయ రైల్వే.

చీఫ్ కమర్షియల్ మేనేజరు,
తూర్పు రైల్వే.

మచిలీపట్నం మునిసిపాలిటీ, మచిలీపట్నం

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన సామగ్రి సప్లయి చేయుటకు మునిసిపల్ కమీషనరు గారిచే 9-4-62 తేదీన సా॥ 4 గంటలకు గాని, అంతకుముందుగా గాని సీలు చేసిన టెండర్లు దాఖలుచేయ గోరబడుచున్నవి. ఆ టెండర్లను కమీషనరు గాని లేక వారి అధికారము పొందినవారిచే గాని, అదే దినము సా॥ 4-30 గంటలకు అప్పట్లో హాజరై యున్న టెండరర్ల సమక్షమున తెరువబడును. టెండర్లను అంగీకరించుటకు లేక రద్దు టెండరునుగాని నిరాకరించుటకు కౌన్సిలుకై సర్వాధికారము కలదు. నిర్ణయించిన గడువు దాటిన తరువాత దాఖలైన టెండర్లు నిరాకరింపబడును. టెండర్లు పెట్టదలచినవారు ప్రథమ ధరావతు రూ. 1000/- లను మునిసిపల్ ఖజానాలో చెల్లించి, పొందిన రశీదును టెండరుకు జతపర్చి పంపవలెను. అర్హత వచ్చిన తరువాత మూడు నెలలలోగా సామగ్రిని ఎఫ్ ఓ ఆర్. మచిలీపట్నంనందు డెలివరీ చేయవలెను.

క్రమ నెం.	సామగ్రి వివరములు	కావలసిన సంఖ్య
1.	4" C.I. పైపులు S/S ఎండ్స్ 'B' క్లాస్ 18'-0 లాంగ్	85
2.	3" C.I పైపులు S/S ఎండ్స్ 'B' క్లాస్ 12 -0 లాంగ్	1551
3.	3"×3"×2" C.I. బ్రాంచి S/S ఎండ్స్	29
4	3"×3"×3" ,, ,,	17
5.	4"×4"×4" ,, ,,	1
6	4"×4"×2" ,, ,,	8
7.	4"×4"×3" ,, ,,	7
8.	5"×5"×3" ,, ,,	2
9.	6"×6"×3" ,, ,,	6
10.	7"×7"×3" ,, ,,	3
11.	7 ×7"×4" ,, ,,	1
12.	8"×8"×3" ,, ,,	1
13.	9"×9"×3" ,, ,,	1
14.	6"×6"×6" ,, ,,	1
15.	3" పైజు 90° స్క్వాగ్ బెండ్ ఫ్లాంగ్డ్ అండ్ స్పిగాట్ ఎండ్స్	6
16.	3" ,, 45° డబుల్ బెండ్ ,,	6
17.	4" ,, 45° C I. బెండ్ S/S ఎండ్స్	1
18.	3" ,, 45° ,, ,,	8
19.	3" ,, 22½° ,, ,,	21
20.	3" ,, 11¼° ,, ,,	31
21.	3"×2" C I. టీపర్ S/S ఎండ్స్	8
22.	6"×3" ,,	1
23.	3" C I క్రాస్	2
24.	3" C I. కాలర్	12
25.	4" ,, ,,	8
26.	5" ,, ,,	2
27	6" ,, ,,	7
28.	7" ,, ,,	4
29.	8" ,, ,,	1
30.	9" ,, ,,	1
31.	3" పైజు డబుల్ ఫ్లాంగ్‌డు స్లూయిస్ వాల్వు గ్లాన్‌ఫీల్డు మరియు టైల్ హుక్కులతో కెన్నడీ టైప్	37
32.	4" ,, ,,	4
33.	3" లకు పరిపోకల C. I. పర్పేస్ బాక్సులు మరియు 4" C I. స్లూయిస్ వాల్వు	39
34.	3" C I కీట్ పైప్ 2'-0 (D F)	5
35.	4 ×3" C. I. టీపర్ S/S ఎండ్సు —	1
36.	3" పైజు 1/32 C. I. బెండ్ S/S ఎండ్సు —	3

మునిసిపలు ఇంజనీరు & కమీషనరు ఇన్ ఛార్జి.

పొదుపునకు



కలకత్తా బల్బులు
వివరములకు "హెచ్ ఆర్. ప్రేడింగ్‌కో. 170, ఎస్ ఎస్ వి పోవరోడ్ మద్రాసు-1
సోల్‌డిస్ట్రిబ్యూటర్లు
ఆంధ్ర, మైసూరు & కేరళకు

టెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా పడమటి పంచాయితీలో సుమారు 12,500/- రూపాయల విలువగల పబ్లిక్ పాయిఖానాల కట్టుటకు సీలువేసిన టెండర్లు స్పెషియల్ 6 వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ప్రకటెంటు
పడమటిపంచాయితీ

టెండరు నోటీసు

కైకరం పంచాయితీ ఏరియాలో రమారమి రు. 38,200/- విలువగల రోడ్డు పనులు చేయుటకు సీలు వేయబడిన టెండర్లు 2-4-1962 తేదీ సాయంకాలం గం 3-00 లవరకు పంచాయితీ ఆఫీసు నందు కార్యనిర్వాహకాధికారిగారిచే తీసుకొనబడి ఆ తేదీనే సాయంకాలం గం. 3-30 నిమిషములకు తెలుపబడును

టెండరుపరతులు, వివరములు ఆఫీసుపని చేయు కాలములో తెలిసికొనవచ్చును

(సం) చెన్నారెడ్డి వెంకటకృష్ణమూర్తి
ప్రకటెంటు
కైకరం పంచాయితీ, కైకరం.

అదోని మునిసిపాలిటీ, అదోని

టెండరు నోటీసు

పనితో లాగబడే 25 పాయిఖానా బండ్లు సప్లయి॥ 25-4-1962 తేదీన మ॥ 12 గంటలవరకు యీ క్రింది పంతకముదారునిచే సీలువేసిన టెండర్లు అందుకొనబడును. ఈ బండ్లు, 20 గాలనుల కపాసిటీగల డ్రమ్ములు, వానికి మూతలు, బాల్ బేరింగ్ ఎక్సిల్ సెంట్లు, 16 × 4' న్యూమాటిక్ రబ్బరుటైర్లు కలిగి యుండవలెను. టెండర్లు పెట్టదలచిన వారు మునిసిపల్ ఖజానాలో రు 275/ ఎర్నెస్టు మొన్నుక్రింద డిపాజిటు చేయవలెను. పెట్టు ఒకటికి రు. 2/- వంతున చెల్లించి, టెండరు నోటీసు, షెడ్యూళ్లు స్పెసిఫికేషనులు పొందవచ్చును.

కె. ఎల్. కాంతారావు
మునిసిపల్ కమీషనరు.

భారత విమానదళమునకు ఏర్‌మెన్ & ఏర్‌క్రాఫ్ట్ అప్రెంటిస్‌లను ఎంచుకొనుట

భారత విమానదళములో యేర్ మెన్ మరియు యేర్ క్రాఫ్ట్ అప్రెంటిసులను తీసికొనుటకై రిక్రూట్‌మెంటు జరుపబడును

ఏర్ మెన్ (వైమానికులు)

వయస్సు.—17 నుండి 20 యేండ్లు. అర్హతలు—సాంకేతిక వృత్తులకు ఎస్ ఎస్. ఎల్ సి మెట్రిక్ లేక 10 వ తరగతి సర్టిఫికేటు గుర్తించబడిన హైయ్యర్ సెకండరీ పాఠశాలనుండి సైన్సు లెక్కలతో పాసై యుండవలెను గ్రూప్ V వృత్తులకు (ఎం. టి. డ్రైవర్లు ఏర్‌క్రాఫ్ట్ హాండ్ జనరల్ డ్యూటీస్ కేటరింగు అసిస్టెంట్లు, మ్యూజిషియన్) నాన్‌మెట్రిక్స్ అర్హులు వీరికి సామాన్యమైన ఇంగ్లీషు వ్రాయును మాట్లాడును తెలియయుండవలెను ఎత్తు—కనీసపు ఎత్తు 5 అ (జ ఎ ఎస్ పోలీసు అండ్ జ టి. జ లకు 5-6 న్యూ ఎం. టి డ్రైవర్లు 5 -5 లు కనీసపు తూకం —105 పౌనులు ఛాతీ కొంతలు 30 అ అది 32 అం లకు విస్తరించవలెను చూపు విషికి ఆరోగ్యం తుష్టాయిలో వుండవలెను.

ఏర్ క్రాఫ్ట్ అప్రెంటీసులు

వయస్సు —15 నుండి 17½ ఏండ్లు. అర్హతలు:—ఎస్ ఎస్ ఎల్ సి మెట్రిక్ లేక గుర్తింపబడిన హైయ్యర్ సెకండరీ పాఠశాలనుండి 10 వ తరగతి సైన్సు లెక్కలతో పాసు అయివుండవలెను ఎత్తు —4 అ 10 అం. కనీసపు తూకము —84 పౌనులు ఛాతీ కొంతలు —సాధారణము 29 అం చూపు విషికి సాధారణ ఆరోగ్యము నిర్ణీత పరిమాణములో నుండవలెను సెలెక్షన్ —ఏర్‌ఫోర్సు రిక్రూటింగ్ ఆఫీసరు ఇచ్చు పరీక్షలలో నెగ్గుటపై ఆధారపడియుండును అర్హులైన అభ్యర్థులు ఈ క్రింద తెలిపిన టూరు ప్రోగ్రాము గమనించి తమకు సమీపమునగల సెంటరుకు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను వచ్చునప్పుడు తమతో కూడా ఈ క్రింది ఒరిజినల్ డాకుమెంట్లు తీసికొని రావలెను (ఎ) విద్యార్హతలు తెలుపు సర్టిఫికేట్లు (బి) గజిటెడ్ ఆఫీసరునుండి/కడపట చదివిన పాఠశాల అధికారినుండి పొందిన కేరక్టర్ సర్టిఫికేటు (గడచిన ఆరు నెలల్లోగా పొందియుండవలెను) (సి) ఆఖరుదఫా హాజరైన స్కూలు లేక కాలేజి అధికారినుండి పొందిన వయస్సు సర్టిఫికేటు ఎస్ ఎస్ ఎల్ సి పుస్తకములలో పుట్టినతేదీ ఇతర తేదీలను తెలుపునట్లు యెడల అందుకు సమానమైన ఇంగ్లీషు తేదీలను తెలుపవలెను (డి) 18 యేండ్లకంటే తక్కువ వయస్సుగల అభ్యర్థులు తమ తల్లిదండ్రులు లేక పోషకులనుండి అంగీకారపు సర్టిఫికేటు తెచ్చి చూపవలెను

షరా — సెలెక్షను కాలములోనే దరఖాస్తు ఫారములు యివ్వబడును ఒక దఫా ఏర్‌ఫోర్సు రిక్రూటింగు ఆఫీసులో పరీక్షింపబడి యెన్నుకోబడిన అభ్యర్థులు మరల పోటరు కావచ్చును కాని గడచిన పరీక్షకు రెండవ పరీక్షకు మధ్య ఆరు నెలల వ్యవధి యుండవలెను మొదటి దినమునందు సెలెక్టు అయిన అభ్యర్థులు మాత్రమే తరువాత జరిపే పరీక్షలకు హాజరగుటకు అర్హులు అట్టివారు తరువాత పరీక్షలకై సెలెక్షన్ సెంటరులో తమ స్వంత ఖర్చులతో 3 లేక 4 దినములు వుండవలసి వుండును క్రింద తెలిపిన తేదీలుగాక యితర దినములలో మరల క్రొత్తగా అభ్యర్థులు యెంచుకొనబడరు.

సెలెక్షన్ కార్యక్రమము

ఏర్‌ఫోర్సు రిక్రూటింగు ఆఫీసరు, ఏర్ ఫోర్స్ స్టేషన్, కాంబరం
ఏర్ మెన్, ఏర్ క్రాఫ్ట్ అప్రెంటీసుల యెన్నికకు :

తేది	కాలము		పరీక్ష స్థలము
9 ఏప్రిల్ 62	♠ 11—00	గం.	(ట్రావెలర్సు) బంగళా వలవి
10 ఏప్రిల్ 62	♠ 10—30	గం.	(ట్రావెలర్సు) బంగళా దిండిగల్
18 ఏప్రిల్ 62	*♠ 11—00	గం	(ట్రావెలర్సు) బంగళా గుడివాడ
19 ఏప్రిల్ 62	*మ. 1—00	గం	(ట్రావెలర్సు) బంగళా భీమవరం
21 ఏప్రిల్ 62	♠ 9—30	గం.	ఎంప్లాయిమెంట్ ఎక్సేంజి విజయవాడ

ఎ. ఎఫ్. ఆర్. ఓ చే ప్రిలిమినరీ యెన్నిక మాత్రము

ఏర్ ఫోర్సు రిక్రూటింగ్ ఆఫీసరు, ఇన్‌ఫెంట్రీ రోడ్ ఎండ్, గ్రౌండ్స్ బెంగుళూరు ఏర్ మెన్ ఎన్నికకు మాత్రం —

5 ఏప్రిల్ 62	♠ 8—00	గం.	గవర్నమెంట్ హైస్కూలు సిమోగా
7 ఏప్రిల్ 62	మం. 12—00	గం.	మునిసిపల్ హైస్కూలు సాగర
8 ఏప్రిల్ 62	♠ 10—00	గం.	గవర్నమెంట్ ఎలెక్ట్రిసిటి బోర్డు హైస్కూలు జాగ్
16 ఏప్రిల్ 62	♠ 7—30	గం	ఏర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు హైగ్రౌండ్స్ బెంగుళూరు
23 ఏప్రిల్ 62	సా 4—00	గం.	మునిసిపల్ హైస్కూల్ పీరాజ్ పేట
26 ఏప్రిల్ 62	♠ 8—00	గం.	సెంట్‌ఆలాయ్‌సెస్‌కాలేజి మంగళూరు

DA 271(18)/61

ప్రభుత్వంలో। రాజమండ్రియందు గల కవులు కోడింగు బ్రాస్సున్ 68° శాత్యంతో మినుపట్నాల్లో 2 సభిలు (పంగనామముల రామచంద్రరావు, బాటి 1/15 గుంటూరు)

అడ్వాన్సు పొందండి

300 600 లకు 1200 రూ॥ 50 నకై 1 రూ॥ 2 రూ చొప్పున ప్రతిరోజూ రెండు యేండ్లలో తిరిగివెళ్లించు పద్ధతిపై పొందండి
SUJATA (Pri) LTD,
40 Qutab Road, DELHI

రీజనల్ రిసర్చి లేబరేటరీ, హైదరాబాద్

(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రిసర్చి)

ప్రకటన నెం : 2/62

ఈ క్రింది ఉద్యోగములకు తగిన అర్హతల గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

1. జూనియర్ లేబరేటరీ అసిస్టెంటు (రెండు ఖాళీలు) గ్రేడు రు 110-4-150-ఇబి-4-170-5-180-5-200

అర్హతలు (i) ఆఖరన పాసైనది. బి. ఎస్. సి డిగ్రీ (i) కలుసుకుంటుదగినది — సెంటిఫిక్ లేబరేటరీ / ఇన్‌స్టిట్యూటు నందు పనిచేసిన అనుభవము. ఒకటో దాదితేక అంతకుపైన ప్రాక్టికల్ అనుభవము. మంచి అనుభవమున్న అభ్యర్థుల విషయములో అర్హతలకు సడలింపబడును.

పైఉద్యోగములకన్నింటికి పైన్నములు కలవు వాటికి హైదరాబాద్‌లో యిదే హోదాగల స్థానిక ప్రభుత్వోద్యోగులు కిప్పేటికి గా మామూలుఅలవెన్సులయిన్వబడును. ఈ ఉద్యోగములు శాశ్వతమైనవి. కాని పొడిగింపబడు చుండుచున్నవి. దరఖాస్తులు పూ॥ కాగితము పై వ్రాయాలి, అందులో పేరు, వయస్సు, పుట్టిన తేదీ, విద్యార్హతలు, అనుభవ వివరములు తెలుపుచూ, సెల్ఫ్ అడ్రస్డ్ యన్వలప్ యొక్క కాపీలు జతపర్చి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు, రీజనల్ రిసర్చి లేబరేటరీ, హైదరాబాద్—9 వారికి 16 ఏప్రిల్ 1962 తేదీకగాని అంతకు ముందుగా గాని చేరునట్లు పంపవలెను. హైదరాబాదునకు ఇంటర్వ్యూకొరకు పిలవబడు అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్సు ఇవ్వబడదు.

మధ్యలో వ్రాసిన తేదీలకు జవాబులు పంపబడవు ప్రకటన నెంబరు, ధరఖాస్తుచేయు ఉద్యోగము పేరు దరఖాస్తు ఫారము పై భాగమున స్పష్టముగా వ్రాయవలెను.

చెన్నపురి బిలియర్డ్స్ పోటీలో గుప్తచే రెండు సెంచరీలు

మద్రాసు, మార్చి 29 :

చెన్నపురి ఆంధ్ర మహాసభలో జరుగుతున్న రాజరత్నం స్మారక బిలియర్డ్స్ పోటీలలో శ్రీ బి. వి. గుప్త, బెంగుళూరు ఆటగాడు శ్రీ ఆర్. రామచంద్రన్‌ను ఓడించినప్పుడు రెండుసార్లు సెంచరీలు సాధించారు.

శ్రీ గుప్త 685-220 పాయింట్లతో గెలుపొందారు ఆయన ఒకసారి వరుసగా 117 పాయింట్లు, మరొక పర్యాయము ఎకటాకీగా 128 పాయింట్లు సంపాదించారు.

నేడే జరిగిన మరొక మ్యాచిలో కీకిందరాబాద్ (సెంట్రల్ రైల్వే) ఆటగాడు శ్రీ ఆర్. కృష్ణారావు శ్రీ జోకన్‌పై (ఎస్. సి) 651 459 పాయింట్లతో గెలుపొందారు

ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (పెరంబూరు)

ఎంప్లాయిమెంటు నోటీసు నెం 8/62

ఈ ఫ్యాక్టరీలో రు 205-280 స్కేలులో జూనియర్ డిజైన్ అసిస్టెంటు ఉద్యోగములు 12 మరి భర్తీ చేయుటకు యీ క్రింద తెలిపిన అర్హతలు గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి (3 ఖాళీలు షెడ్యూల్డు కులములవారికి రిజర్వుచేయబడినవి)

అర్హతలు సూచింపబడిన సంస్థనుండి మెకానికల్ ఇంజనీరింగునందు డిప్లొమా గాని లేక గవర్నమెంటు ఆఫ్ ఇండియా గుర్తించినట్టి సమానమైన డిగ్రీగాని పొందియుండవలెను.

వయస్సు : 18 మరియు 25 సంవత్సరాలకు మధ్య నుండవలెను

శిక్షణ అడ్మినిస్ట్రేషన్ వారు నిర్ణయించు నిబంధనలు ప్రకారము రెండు యేండ్లు శిక్షణపొందవలెను. ఈ కాలములో రూల్సుప్రకారము కనుపుబత్తెమున్నూ రూ. 130 స్టైపెండున్నూ చెల్లించబడును శిక్షణానంతరము రైల్వే వారిచే ఉద్యోగమునకు పూర్తి యివ్వబడదు కాని సంతృప్తికరముగా శిక్షణ పూర్తిఅయిన తరువాత అభ్యర్థులు జూనియర్ డిజైన్ అసిస్టెంటుగా రు. 205-7-240-8-280 స్కేలులో ఖాళీల సంఖ్యనుబట్టి, ఉద్యోగములోనికి తీసికొనబడవచ్చును.

షెడ్యూలుకులములు/తెగలు మరియు క్రింది మీడియంలో విద్య నభ్యసించుచుండు లోగడ భారతదేశమందలి క్రింది స్థావరములవారికి వయోపరిమితిని 5 సంవత్సరములకు పెంచబడును.

నిలాగునుండి వచ్చిన శరణార్థులకు వయో పరిమితి 3 సంవత్సరాలకు సడలింపబడును. కాని వారు నిలోన్ నుండి బహిష్కరింపబడిన వారు అని నిలోనులోని భారతహైకమీషనరు ఫర్ ఇండియా వారిచేత సర్టిఫికేటుపొందివుండవలెను. సైన్యములో సర్వీసు పొందిన అభ్యర్థులు గజెటెడ్ ఆఫీసరు / మేజర్ స్థాయి వారిచేత సర్టిఫికేట్లను పొందిన యెడల వారి వయోపరిమితియందు సైన్యములో సర్వీసు చేసిన కాలము సడలింపు చూపబడును.

నిర్ణయించిన దరఖాస్తు ఫారము కావలసినవారు పర్సనల్ ఆఫీసరు, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, మద్రాసు—23 వారి నుండి పొందవచ్చును. ఫారమునకై వ్రాయు కవరుమీద "దరఖాస్తు ఫారమునకు అర్జీ అని పోస్టుద్వారా పై ఆఫీసరునకు పంపుచూ, దరఖాస్తుఫారము ఖరీదు క్రింద కాస్ట్ పోస్టల్ ఆర్డరు రు. 1/- మీద దానిని డిప్యూటీ పైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసరు ఇంటిగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ, మద్రాసు వారికి, జి. పి ఓ మద్రాసు—1 నందు చెల్లించునట్లుగా తీసిపంపవలెను. ఈ పోస్టల్ ఆర్డరు సక్రమముగా భర్తీ చేయవలెను. తప్పుగా వ్రాసిపంపిన ఫారమునకై పంపే అర్జీ నిరాకరింపబడును షెడ్యూల్డుకులములు/షెడ్యూల్డు తెగల అభ్యర్థులు తమ దరఖాస్తు అర్జీని పై అడ్రసునకు పంపుచూ, సదరు అర్జీకి 25 పైసల స్టాంపులు అంటించి, తమ కులము/తెగ తెలుపుసర్టిఫికేటునకు నకలు తీసి జతపర్చిపంపవలెను లేకున్న దరఖాస్తునకై పంపే అర్జీ నిరాకరింపబడును ప్రతిఅభ్యర్థులున్నూ తమఅర్జీలతో 9 × 4' పరిమాణముగల కవరుమీద స్వంత అడ్రసు వ్రాసి, స్టాంపువేయక పంపవలెను ఈ అర్జీలు 16-4-1962 తేదీ వరకు అంగుకొనబడి, దరఖాస్తు ఫారములు పంపబడును. భర్తీ చేసిన దరఖాస్తు ఫారములు అందుకొనుటకు ఆఖరు తేదీ 30-4-62 దరఖాస్తులు పోస్టుద్వారా పర్సనల్ ఆఫీసరు, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ పెరంబూరు, మద్రాసు—23 వారికి పంపవలెను కవరుమీద "ఎంప్లాయిమెంటు నోటీసు నెం 8/62, జూనియర్ డిజైన్ అసిస్టెంటు ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాయవలెను

దరఖాస్తుతోబాటు తమ విలాసము గల సక్రమమైన స్టాంపుల నంటించిన కవర్లను పంపబడు అభ్యర్థులకు మాత్రము దరఖాస్తు ఫలితములను తెలుపబడును.

అభ్యర్థులు దరఖాస్తులలోని 3 వ పేజీలో తెరు సంతకమునకు దగ్గ కంటిపట్ల తీయబడిన తమ ఫోటోలను తప్పక అమర్చి పంపవలెను. అట్లు చేయని యెడల దరఖాస్తులను నిరాకరింపబడును క్యాన్‌వాసింగు చేయువారిని ఉద్యోగార్థులు లేనివారుగా పరిగణింపబడి త్రోసివేయబడుదురు

పర్సనల్ ఆఫీసర్.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7;
ఆంగ్లంలో వార్తలు : ఉ: 8; మ: 1-30, సా: 6; రా: 9]

ఆదివారం, ఏప్రిల్ 1

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6 35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీతశిక్షణ 7-30 ఆకాశవాణి: సంస్కృతి కార్యక్రమము 7-45 వి శ్రీ ఖంజే ఖయాల్ 8-15 హిం బా. 8-30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్ 8-35 సుబ్రహ్మణ్యగీతము 8 45 పిల్లలకు పాటలు 9-00 బల్బోం శేలియే

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము 2-00 హిందీ శ్రీ సంగం సంగీత్ 2-10 ఉ. బా 2-20 బాలవినోదం పిల్లల కార్యక్రమము 3-00 విజయవాడవలె 4-00 బా తా వ రణ మూదన

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా. 6-15 విలుగుకేతుంటారు: నాటిక-శంకరమంచి సత్యం 7-15 కన్నడ కోలెలకు 7-30 హిందూస్థానీ సంగీత కచేరీ (విజయవాడనుండి రిలే) 8-30 గోవిందరావ్ దంతాలే, ఖయాల్ 9 15 ఉ వా. 9-80 వార్తావాహిని 9 45 నాటక ఉపోహము-విలువాకూ రంగస్థల నాటిక 11-15 ప్రసారసమాప్తి

హైదరాబాదు (బి)

(60 12 మీటర్లు)

ఉ॥ 6-30 ఎలవె 7-45 ప్రసార సమా॥ 8-00 ఎలవె 8 30 ఎలవె 8-30 టి వి. విశ్వారాధం గాత్రం 9-30 ప్రసారసమా॥

(42 02 మీటర్లు)

మ॥ 12-30 ఎలవె 2-10 శాస్త్రీయ సంగీతము: ఎస్ ఎస్. సుబ్బులక్ష్మి 2-20 ఎలవె 4 00 బా తా వరణ మూదన.

(60 12 మీటర్లు)

సా॥ 6-00 ఎలవె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎలవె 9-15 గ్రామసంగ 9-30 ఎలవె 11-15 ప్రసారసమా॥

విజయవాడ

(857 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 భక్తి రంజని హెచ్‌ఆండం రామాయణకీర్తనలు 6-55 ప్రసారతరంగిణి 7-15 సంగీత శిక్షణ 7-30 ఆకాశవాణి (హైదరాబాగు నుండి రిలే) 7-45 శ్రీ గ రా జ కృతి సమాన్మాయం 8-15 హిం. బా. 8-30 పాలవెలి : పిల్లల కార్యక్రమము;

మ॥ 12-30 డి. పాండురంగరాజు 1 ఆకాశవాణి వాద్యబృందం 1-30 లలిత సంగీతం-ఎం. వి. వరపరాజు 2 బా తా వరణ మూదన. 3 బొటనగ్రేలు నాటిక 4 బా తా వరణ మూదన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామజీవితము ప్రసంగం 7-30 బిస్మిల్లాబృందం శేషాచార్య కచేరి 9-15 లలితసంగీతం ఎం. వి వరపరాజు 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 హైదరాబాదు వలె 11-15 ప్రసారసమా॥

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడిలగళ్ 7 వాద్యగోష్ఠి 7-10 వేటి కార్యక్రమ వివరణ 7-15 తి.వా. 7-30 టి. ఆర్. రత్నవేలు. వయొలిన్ 8 మధురగీతం టి. కె రామచంద్రన్ 8-15 పుదుక్కోట్ కృష్ణమూర్తి వయొలిన్.

మ॥ 12-30 కీర్తనలాల 1 హిందూస్థానీ సంగీతం. మూలిబాకా కాన్ 1-30 గానమంజరి ఎస్ ఎస్. సుబ్బులక్ష్మి కీర్తనలు ఎస్. గోవిందరాజన్ 1-40 హిం. బా. 1-50 గీతమంజరి 2 కా. బా 2-10 వీణ, గోటువాద్యం: విలయ విద్వాంసులు 2-30 తిరువెంగాడు పి శెల్వరత్నం 3 ఎస్. ఎల్. గానసరస్వతి 4 బా తా వరణ మూదన.

సా॥ 5-30 నూతన సత్యనారాయణ 6.05 ప్రాంతీయ కెండిగళ్ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 తి వా. 7-30 రంగనాయకి పార్థసారథి వీణ 8 ఎన్. లలిత 8-30 ఎస్ వరసింహులు 9 ఎస్ కోమలవల్లి, జి. శ్రీనివాసన్ వయొలిన్ 9-30 తిమిళ జేళపు జానపదగేయాలు 9-50 మధుర గీతము కోనల, మల్లిక్ 10 సభ్యితా మృదంగం పూర్తార్ ఎ జి సుబ్బన్నాయం 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

(211 8, 49 80 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ ఎలవె 7-15 సంగీత మంజరి 7-30 ఎ ఎలవె 8-15 ఎ ఎలవె.

(211-8, 41 83 మీటర్లు)

మ॥ 10-45 ఆటవిడుపు : ప



సోల్ ఏజంట్లు

ఓ మెగా టి షాప్

వాచీలకు

(మద్రాసు)

వెస్టెండ్ - ఫేవర్ లూబా
రోమర్-సాండోజ్-కామి
మొదలగువాటికి స్టాకిస్టులు

గనీ & సన్సు

మద్రాసు - బెంగుళూరు

రాజ్యసభ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం

ఫలితాలు తెలిసిన 53 స్థానాల్లో 38 స్థానాలు కైవసం

న్యూఢిల్లీ, మార్చి 30: పది రాష్ట్ర శాసనసభ నియోజక వర్గాలనుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో యింతవరకు ప్రకటించిన 53 స్థానాల్లోను కాంగ్రెస్ 38 స్థానాలను గెల్చుకున్నది. మిగతా 15 స్థానాలలో కమ్యూనిస్టులు 3, పి. యస్. పి. 2, జనసంఘ్, 2, సోషలిస్టు 1, స్వతంత్రులు 7 సాధించారు.

మదరాస్, ఒరిస్సా, అస్సాం, బీహార్ లలో ఎన్నికల ఫలితాలు ఇంకా రాలేదు.

గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల్లో యీ రాష్ట్రాలకు కేటాయించిన మూడేసి స్థానాలను కాంగ్రెస్ వశపరచుకుంది.

నిన్న ఎన్నికయిన ప్రముఖులలో కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ (మైసూర్), కేంద్ర ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్ లాల్ హాథీ (గుజరాత్), మహారాజ్ మాన్ సింగ్ (ఇండిపెండెంటు-రాజస్థాన్), కేంద్ర విద్యుచ్ఛక్తి నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్, శ్రీ ఎ. బి. వాజ్ పేయీ (జనసంఘ-ఉత్తరప్రదేశ్), శ్రీ యం. సి. చాగ్లా (కాం-మహారాష్ట్ర) వున్నారు.

బీహార్ లో కాంగ్రెస్ కు 4 స్థానాలు లభ్యం

పాట్నా, మార్చి 30: బీహార్ శాసన సభనుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో మొత్తంఏడుస్థానాలకు కాంగ్రెస్ నాలుగుస్థానాలను గెల్చుకున్నది.

స్వతంత్ర, పి.యస్. పి., ఝార్ఖండ్ పార్టీలు తలొకటి సాధించాయి.

ఎన్నికైన అభ్యర్థులు శ్రీయుతులు బి. బి. వర్మ, డి. ఎ. మాలిక్, డాక్టర్ సయ్యద్ మహమ్మద్, (శ్రీ మహావీర్ దాస్ (అంతా కాంగ్రెసు సభ్యులు), శ్రీ గంగాశరణ్ సిన్హా (పి. యస్. పి.), శ్రీ జగత్ ప్రసాద్ నారాయణ్ సింగ్ (స్వతంత్రపార్టీ), శ్రీ మోహన్ సింగ్ ఓలెరాయ్ (ఝార్ఖండ్).

ఉత్తరప్రదేశ్ లో హఫీజ్ మహమ్మద్ ఎన్నిక

లక్నో, మార్చి 29: ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికఅయిన అభ్యర్థులు: శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్, శ్రీమతి ఉమా నెహ్రూ, శ్రీయుతులు చందన్ దత్ పాండే, లీలాధర్, ధరమ్ ప్రకాశ్, ప్రకాశ్ నారాయణ్ సప్రూ, డా. మదన్ మోహన్ సింగ్ సిద్దూ, శ్రీమతి అనిస్ కిద్వాయ్ (వీరంతా కాంగ్రెస్ వారు), శ్రీ అతిల్ బిహారీ వాజ్ పేయీ (జనసంఘ్,) శ్రీ చంద్రశేఖర్ (పి. యస్. పి.,) శ్రీ గౌరీ మురహరి (సోషలిస్టు,) శ్రీ సీతారామ్ జైపూరియా (ఇండిపెండెంట్.)

పంజాబ్

చండీఘర్, మార్చి 29: పంజాబ్ శాసనసభనుంచి శ్రీ చమన్ లాల్ (ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు.) డా. అనూప్ సింగ్, శ్రీ సూర్జిత్ త్వాల్ (ముగ్గురూ కాంగ్రెస్ అభ్యర్థులు) రాజ్యసభకు ఎన్నిక అయినట్లు నేడు ప్రకటన జరిగింది.

ఈ ఎన్నికల్లో మొత్తం 15 మంది పోటీచేశారు.

రాజస్థాన్

జైపూర్, మార్చి 29: రాజస్థాన్ నుంచి మహారాజామాన్ సింగ్ (ఇండిపెండెంట్,) యిద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు,మరోస్వతంత్రఅభ్యర్థి రాజ్యసభకు ఎన్నిక అయినారు.

మధ్యప్రదేశ్

భోపాల్, మార్చి 9: మధ్యప్రదేశ్ శాసనసభ నుంచి అయిదుగురు సభ్యులు నేడు రాజ్యసభకు ఎన్నికైనారు.

వీరు: మహంత్ లక్ష్మీనారాయణ దాస్ (కాం), సయ్యద్ అహ్మద్ మీర్జా (కాం), శ్రీ విమల్ కుమార్ చోరాడియా (జనసంఘ్), శ్రీ రామ్ సహాయ్ పక్సేనా (కాం), శ్రీ రమేశ్ చంద్ర ఖంఖేడర్ (ప్రజాసోషలిస్టు).

మైసూరు-చిక్కమగళూరు

బెంగుళూరు,మార్చి 29. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ మైసూరు శాసనసభనుంచి రాజ్యసభకు యెన్నికైనారు.

ఇతర అభ్యర్థులు: శ్రీ యం. గోవింద రెడ్డి, శ్రీ పాటిల్ పుట్టప్ప (ఇద్దరూ కాంగ్రెసువారు) శ్రీ జె. వెంకటప్ప (స్వతంత్ర అభ్యర్థి)

మైసూరులోని నాలుగు స్థానాలకు 12 మంది అభ్యర్థులు పోటీచేశారు.

గుజరాత్ లో జైశుక్ లాల్ హాథీ యెన్నిక

అహ్మదాబాదు, మార్చి 29: కేంద్ర నీటి పారుదల శాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్ లాల్ హాథీ మాజీ గుజరాత్ మంత్రి శ్రీ మలిక్ లాల్ షా, శ్రీ మగన్ లాల్ శంకర్ భాయ్ పటేల్ లు గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నిక అయినట్లు యీ సాయంత్రం ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్

కలకత్తా,మార్చి 29: పశ్చిమబెంగాల్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో ఈ క్రిందివారు ఎన్నికైనారు:

సయ్యద్ నౌషాద్ అలీ (కమ్యూనిస్టు పార్టీ బలపరచిన అభ్యర్థి), శ్రీ పన్నాలాల్ పురాణీ (కాం), శ్రీ సురేంద్ర మోహన్ ఘోష్ (కాం-ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు) శ్రీ రామ్ ప్రసన్న రే (కాం), డాక్టర్ నీహార్ రంజన్ రాయ్ (కాం-ప్రస్తుత సభ్యుడు), శ్రీ పరిన్ ఘోష్ (కమ్యూనిస్టు పార్టీ)

కేరళ

తిరువేంద్రం, మార్చి 29: కేరళ నుంచి శ్రీమతి దేవకీగోపీదాస్, శ్రీ పలత్ కున్ హికోయా (ఉభయులూ కాంగ్రెస్ వారు) శ్రీ యమ్. యస్. గోవిందన్ నాయర్ (కమ్యూ) లు రాజ్యసభకు ఎన్నికైనారు.

కరెన్సీ నోట్లువేసే కాగితం మిల్లు

బ్రిటిష్ కంపెనీతో భారత్ ప్రభుత్వ ఒడంబడిక

న్యూఢిల్లీ, మార్చి 28: మూడవ ప్రణాళికా కాలంలో మధ్యప్రదేశ్ లోని హోషంగాబాదులో కరెన్సీ నోట్లకు, బ్యాంకునోట్లకు, తపాలాబిళ్ళలకు వినియోగించే కాగితాన్ని తయారు చేసే మిల్లును నెలకొల్పడానికి సాంకేతిక సహాయార్థం ఒక బ్రిటిష్ కంపెనీకి భారత ప్రభుత్వానికి మధ్య నేడు ఒడంబడికపై సంతకాలు జరిగాయి.

ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. టి. షా, భారత దేశంలో ఆ బ్రిటిష్ కంపెనీ అటార్నీ శ్రీ ఆర్. కె. ఆరోరా ఒడంబడికపై సంతకాలు చేశారు.

ఆదివారాలకల్లా మొదటిదయిన ఈ మిల్లు 1966 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. సంవత్సరానికి 2 వేల టన్నుల సెక్యూరిటీ కాగితాన్ని ఉత్పత్తి చేసేందుకు వీలుగా మూడుయంత్రాలుంటాయి.

నూజివీడు బొగ్గుగనులు

హైదరాబాద్, మార్చి 27:— శ్రీ యం. ఎస్. ఆర్. వి. ప్రసాదరావును నల్గొండ జిల్లాలో ప్రథమశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు.

త్రవ్వకాలవల్ల వెల్లడి: లోక్ సభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 29: కృష్ణాజిల్లాలోని నూజివీడువద్ద జియోలాజికల్ సర్వేవారు ఇటీవల జరిపిన త్రవ్వకాల వల్ల ఆ ప్రాంతంలో 25 చదరపుమైళ్ళ మేర బొగ్గుగనులు వున్నట్లు కనుగొనబడిందని కేంద్ర గనులు చమురుశాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు లోక్ సభలో వెల్లడించారు.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ నూజివీడు తాలూకాలో నీటితోసం ఎస్కోనూతులు త్రవ్వగా అయిదు నూతులలో 25 చదరపుమైళ్ళలో బొగ్గువుండే సూచనలు కనిపించాయని తెలియజేశారు. గొల్లపల్లికి 400 మీటర్లు తూర్పుగా వున్న ప్రాంతంలో త్రవ్వినబావిలో బొగ్గు అచ్చులు 6 మీటర్లు మందంగా వున్నాయని మంత్రి వెల్లడించారు.

బొగ్గు అచ్చుల నాణ్యాన్ని, గట్టితనాన్ని పరిశీలించుటకు ఇంకా కొంతి పరిశోధన జరపాలని, ఆ ప్రాంతంలో గనుల త్రవ్వకంవలన ఆర్థికంగా లాభిస్తుందా లేదా అనేవిషయం పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారని, రాష్ట్రప్రభుత్వంవారు పరిశీలిస్తున్నారని కేంద్రమంత్రి శ్రీ మాలవియా తెలియజేశారు.

బడ్జెట్ పై సంతకాలు జరిగాయి.

చేనేత పరిశ్రమలో మరమగ్గాల ఏర్పాటు

మందకొడిగా జరుగుతున్నదని కేంద్ర అంచనాల సంఘం విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 27: రెండవ ప్రణాళికా కాలంలో చేనేతమగ్గాలను మరమగ్గాలుగా మార్చుటానికి జరిగిన అభివృద్ధి 'మందకొడి'గా సాగినందుకు లోక్ సభ అంచనాల సంఘం నిశితంగా విమర్శించింది. సహకార మరమగ్గ కేంద్రాల పరిమాణం మీద వాటిని నెలకొల్పే ప్రదేశాలమీద నిర్బంధాలు విధించటం యిలాంటి స్వల్ప ఫలితాలకు కారణమై ఉండవచ్చునని సూచిస్తూ ఆ నిర్బంధాలను తొలగించ వలసినదిగా అంచనాల సంఘం ప్రభుత్వాన్ని కోరింది

36 వేల చేనేతమగ్గాలను మరమగ్గాలుగా మార్చటం అంతా పెద్ద బ్రహ్మాండమైన పథకం కాదంటూ యీ విషయంలో అభివృద్ధి బాగా జరుగక పోవటం దురదృష్టకరమని యీ సంఘం అధ్యక్షుడు శ్రీ హెచ్. పి. దాసప్ప నేడు లోక్ సభకు సమర్పించిన 168 వ నివేదికలో పేర్కొన్నారు. ప్రణాళికా లక్ష్యమైన 36 వేలకు కేవలం 18469 దరఖాస్తులురాగా ప్రభుత్వం వాటిని మంజూరుచేసింది.

రైల్వే బిల్లులకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 28: రాజ్యసభ నేడు భారతీయ రైల్వేల సవరణ బిల్లును (రైలు కార్మికుల (వుద్యోగాలు క్రమబద్ధం చేసే) సవరణ బిల్లును ఆమోదించింది. 1961-62లో రైల్వేల అదనపు వ్యయానికి సంబంధించిన నిర్ణయాలబిల్లునకూడా సభ ఆమోదించింది.

తృతీయ ఆర్థిక సంఘ సిఫార్సుల అమలుకు కేంద్ర ఎక్సయిజు సుంకాల పంపిణీ బిల్లుపై రాజ్యసభ నేడు అసంపూర్తి చర్చ జరిపింది.

రైల్వేల సవరణ బిల్లు, గ్రేలు ప్రమాదంలో మరణించిన ప్రయాణీకులనికుటుంబాని కిచ్చే పరిహారం యొక్క గరిష్ట పరిమితిని రు 20,000 వరకు పెంచింది.

రక్షణ సంస్థల్లో దుబారా; ఆలస్యం

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 29: రక్షణశాఖ సంస్థలలో ఉత్పత్తి తగ్గుదల, అనవసర ఖర్చు, ఆలస్యాలు, ఉత్పత్తి ఖర్చుపై అజమాయిషీ లోపం, మొదలగు వాటిని పబ్లిక్ అకౌంట్సు కమిటీ 1961-62 నివేదికలో విమర్శించింది. ఇంకా ఇలా పేర్కొన్నది.

"సైనిక శకటాలు పరిధైన స్థితిలో లేవు. దీనివల్ల గట్టి శ్రద్ధ వహించాలి. ఆయుధాల డిపోలో అరుబయట పూడ్చవలసి భద్రపరచడంబరులు పైన ఏదయినా కప్పవేయించడం జరగాలని చేసిన సూచనను ఇంకా పాటించలేదు. శకటాలను భద్రంగా వుంచడంలో అజాగత్త కనుపిస్తున్నది. పీటి తాలూకు రికార్డులు నమ్మదగినవిగా లేవు. ట్రాక్టర్ల తయారీలో జరుగుతున్న రక్షణశాఖ ఈ పథకం జయప్రదంగావించేందుకు కృషి చేస్తుందని ఆశిస్తాం."

సూతన కాంగ్రెసు పార్లమెంటరీ పక్షం

ఏప్రిల్ 3 న నాయకుని ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 28: ప్రస్తుత పార్లమెంటులోని కాంగ్రెసు పక్ష కార్యనిర్వాహకవర్గం నేడు ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షతన చివరి సమావేశం జరిపింది.

పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికైన స్వతంత్రుడు, శ్రీ సుధీర్ ఘోష్ కాంగ్రెసుపక్షంలో చేరికకు పెట్టుకున్న దరఖాస్తు తదుపరి సమావేశానికి వాయిదా వేయబడింది.

శుక్రవారంనాడు కాంగ్రెసు పక్షం వీడ్కోలు సమావేశం జరుపుతుంది.

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పక్ష నాయకుని ఎన్నిక ఏప్రిల్ 3 న జరుగుతుంది. నూతన పార్లమెంటు సమావేశానికి ఏప్రిల్ 18 న రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేస్తారు. ఆ సమావేశం చివరలో పార్టీ కార్యనిర్వాహక వర్గం, తదితర నిర్వాహకుల ఎన్నిక జరుగుతుంది.

ఏప్రిల్ 16 న తృతీయ లోక్ సభ సభ్యులు ప్రమాణస్వీకారం తీసుకుంటారు. రాష్ట్రపతి ఎన్నిక ఏప్రిల్ 17 న జరుగుతుంది.

"ఒకరోజు ముచ్చట"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29: ఇవాళ శాసనసభలో అదనపు పద్దులపై ఓట్లుతీసుకొనేటప్పుడు- 'అయిస్-నోస్'-అనే పదాలకు 'అవును-కాదు' అనే పదాలు సరిగా వున్నవా అలోచించి చెప్పండని సభాపతి- శ్రీ బి. బి. సుబ్బారెడ్డి సభ్యులను కోరారు. ఈ రెండు పదాలుకూడా తెలుగులోనే చెప్పడము తమ అభిమతముగా వారు నిన్న 'అవును-కాదు' అని అనిపించారు. ఇంతకన్న అలవాటుఅయిన 'అయిస్-నోస్' బాగుందని, వీలుగావుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు సూచించారు. సభాపతి ఆ సూచనను ఇవ్వాళ అమలు జరిపారు.

ఈ క్రిందివారు ఎన్నికైనారు:

సయ్యద్ నౌషాద్ అలీ (కమ్యూనిస్టు పార్టీ బలపరచిన అభ్యర్థి), శ్రీ పన్నాలాల్ పురాణీ (కాం), శ్రీ సురేంద్ర మోహన్ ఘోష్ (కాం-ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు) శ్రీ రామ్ ప్రసన్న రే (కాం), డాక్టర్ నీహార్ రంజన్ రాయ్ (కాం-ప్రస్తుత సభ్యుడు), శ్రీ పరిన్ ఘోష్ (కమ్యూనిస్టు పార్టీ)

టిక్కెట్టు లేకుండా ప్రయాణంచేయుట నేరము

నేరము చేసినవానికి కూడా యీ విషయము తెలియును. చెక్కింగు వారు వచ్చినప్పుడు యితడు వంగి క్రింద చూరి, దాగుకో ప్రయత్నించును. మీరు యీ విషయం పట్టించుకొనకపోతే, వానికి సహాయపడినట్లే!

ఇట్టి వారిని పట్టియిచ్చి, మీ యాక్కా, మీ దేశముయాక్క అభ్యుదయమునకై, రైల్వేవారితో సహకరించండి.

మీరు మీ

టిక్కెట్లు లేని ప్రయాణములను ఆపడానికి మాకు సహాయపడండి

FINEST IN HOME ENTERTAINMENT



మోడల్ 5169
ఫాల్కన్
6 వాల్వులు ఎసికి మాత్రం
రు. 450/-

మోడల్ నెం. 5269
అల్ బెట్రాస్
5/6వాల్వులుఎసి లేకడిసి మెయినులకు
రు. 425/-

మోడల్ 5369
స్వాలో
4-స్పీడ్ 6 వాల్వు
పియానోకీ ఆపరేషనీ
ఆటో రేడియోగ్రామ్
ఎసికి మెయినులకు
రు. 1150/-

మోడల్ 5860
ఎవరెస్ట్-1
ట్రాన్సిస్టర్ పోర్టబుల్
రేడియోగ్రామ్ 4-స్పీడ్
రు. 375/-

షెర్పా
4 స్పీడ్
రికార్డు ప్లేయర్ ఆటాచ్ మెంట్
మోడల్ 8160 ఎసి మెయినులకు
మోడల్ 8660 డ్రై బ్యాటరీ
ఆపరేషనకు రు. 185/-

"HIS MASTER'S VOICE"

"HIS MASTER'S VOICE"

All Prices are Inclusive of Excise Duty. (Sales and Other Taxes Extra)
The Gramophone Co., Ltd. (Incorporated in England with Limited Liability)

కుష్ఠువులడాక్టరుగారిరాక!!!

మా డాక్టరుగారగు
వైద్యశ్రీ గ్రంధే రఘురామగుప్తగారు
యీ క్రింద వివరింపబడిన విధముగా పర్యటించెదరు

31-3-62 శనివారము
జి. వి. వి శెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ సమీపములో, బరంపురం

2-4-62 సోమవారము
సమయమంతుల సోమరాజు గారి సత్రం, తుని

6-4-62 శుక్రవారము,
7-4-62 శనివారము
రూం నెం. 17, శంకర్ షేర్ హోటల్, అఫ్జల్ గంజ్, (గోలిగూడ చమన్ దగ్గర) హైదరాబాదు.

9-4-62 సోమవారము
రూం.నెం 5, యాస్రిజ్ లాడ్జింగ్, కాజీపేట, వరంగల్

11-4-62 బుధవారము
పి. కె. బిల్డింగ్స్, ధర్మశాల, రాయచూరు R.S.

14-4-62 శనివారము
రాయల్ రిఫ్రెషింగ్ రూమ్స్, అనంతపురం.

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, నపుంసకత్వము, పక్షవాయువు, బోదకాళ్లు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు, క్యాన్సర్, సమస్త మెండివ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును. కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రూ.5-00

పాతరోగులకు సలహా ఉచితము.

గమనిక:—డాక్టరుగారివద్ద ఔషధములు లభించును. ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తి మొత్తము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కన్సిలేషను రూ. 20/-లు అడ్వాన్సుగా చెల్లించిన మిగతా పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి.పి. గా పంపబడును.

ఫోన్ నెం. 22.
టెలిగ్రామ్సు: 'లెప్సిల్'
మార్కాపురం.
కర్నూల్ జిల్లా.

ఇట్లు,
మేనేజర్,
అమరజ్యోతి ప్రౌడక్ట్సు
పి. బి. నెం. 26



గ్రామ్సు: 'పార్షిల్'
రాజమండ్రి ఆఫీసు: 180
రసిడెన్సు : 159

భారత మోటారు పార్షిల్ సర్వీసు

(హైదరాబాద్ బ్రాంచి ఆఫీసు స్థాపించబోతున్నది. ఫోన్ 35889)

ఈ సంస్థ మద్రాసునుండి బరంపురంవరకూ 30 బ్రాంచీలద్వారా వ్యాపారస్తులకు సేవచేయుచున్నది. భారత మోటారు పార్షిల్ సర్వీస్ సంస్థ ది 31-3-62 తేదిని కిషన్ గంజ్ రోడ్, హైదరాబాద్ లో బ్రాంచి ఆఫీసు ప్రారంభించబోతున్నది. త్వరితముగాను, భద్రముగాను సకాలములో మీ సరకులను రవాణా చేయుటయే యీ సంస్థయొక్క ప్రత్యేకత.

అతి జాగ్రత్తగా సకాలములో రవాణా చేయుటకు మీ సరకులను భారత మోటారు పార్షిల్ సర్వీసుద్వారా పంపండి.

బ్రాంచి ఆఫీసులు

మద్రాస్ (ఫోన్: 32368)	పిఠాపురం
విజయవాడ-1(ఫోన్: 2268)	గొల్లప్రోలు
విజయవాడ-2	తుని
ఏలూరు	అనకాపల్లి
నిడదవోలు	విశాఖపట్నం
భీమవరం	విజయనగరం (ఫోన్: 180)
మార్టేరు	శ్రీకాకుళం
పాలకొల్లు	ఆముదాలవలస
రాజమండ్రి H.O.	నరసన్నపేట
అమలాపురం	టెక్కలి
రాజోలు	పలాస
ద్వారపూడి	సోంపేట
అనపర్తి	ఇచ్ఛాపురం
సామర్లకోట	బరంపురం
కాకినాడ	

TARAKA

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ ఫాల్గుణ బా॥ దశమి 1962 సం॥ మార్చి 31 శనివారం
ఈ॥ దశమి సా॥ 5-41; శ్రవణం తె. 4-17; వర్జ్యం ప. 9-38 ఉ 11-8 తు.
బా॥ ఏకాదశి ఏప్రిల్ 1 ఆదివారం
ఆ॥ నికాదశి ప. 3-3; ధనిష్ఠ రా. 2-11 వర్జ్యం ప. 7-55 ఉ 9-23 తు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొవరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మవథములు తెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ ఫాల్గుణ బా॥ దశమి
శ నివా రం

సిరియా విప్లవం

1961 సెప్టెంబరులో ఈజిప్టుతో తెగతెంపులు చేసుకోడానికి ఏ సేనానులు సైనిక విప్లవాన్ని తెచ్చి, స్వతంత్ర సిరియాను సంయుక్త అరబ్ రిపబ్లిక్‌తో చేరు చేశారో వారే ఇప్పుడు తిరిగి తాము ఏర్పాటు చేసిన పార్లమెంటును, ప్రభుత్వాన్ని కూలద్రోసి, అధికారాన్ని తమ చేతుల్లోకి తెచ్చుకున్నారు. ఇది ఇట్లాజరగడానికి చాలా కారణాలు వుండవచ్చు. అయితే ఇందులో ప్రధానమైన దేమిటంటే సైన్యం అండతో ఎన్నికలు జరిపించుకొని పార్లమెంటును ఏర్పాటు చేసుకొని, బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని నెలకొల్పిన రాజకీయవేత్తలు ప్రజలకు అనుకూలమైన పనులను చేయడం గాక ప్రజల సుఖసౌఖ్యాలకు భంగం కలిగే పనులు చేయడం మొదలు పెట్టారు. సైన్యం శ్రీ నాసర్‌కు అతని తజిప్టుకు ఎదురు తిరిగింది గదా అని, సిరియా తన ఏలుబడిలో వుండగా శ్రీ నాసర్ సిరియా ప్రజల క్షేమం కోసం చేసిన పనులను, అమలు జరిపిన కార్యక్రమాలను రద్దుచేయడం ప్రారంభించారు. పార్లమెంటులు, ప్రభుత్వాలు ప్రజల ఓట్లతో ఎన్నిక అయి అధికారంలోకి వచ్చినప్పుడు ఆ ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం సబబేఅయినా రాజ్యాంగంశాసిస్తున్న సమాజ న్యాయాన్ని త్రోసిరాజనడానికి వీలులేదు. అంతేగాక ఈ పార్లమెంటును ఈ ప్రభుత్వాన్ని ఇక్కడ ప్రజలకన్నా సైన్యం ఏర్పాటు చేసిందనడంలో అర్థం వుంది.

1961 సెప్టెంబరుకుపూర్వం ఎన్నికలు జరిగినప్పుడు ప్రజలు సంయుక్త అరబ్ రిపబ్లిక్‌కు అనుకూలురైనవారిని ఎన్నుకున్నారు; ఆతర్వాత జరిగిన ఎన్నికలలో వారిని ఓడించారు. అనగా ఈ ఎన్నికలలో సైన్యం బలం ఎంతగాపనిచేసిందీ వ్యక్తం అవుతున్నది. ఈ విషయాన్ని సిరియా మా జీ ప్రభుత్వం గ్రహించలేదు. గ్రహించినా ఇరాక్‌తోకలిసి స్వంతదేశంలో సైన్యాన్ని అదుపులోపెట్టవచ్చునని అనుకున్నది. అటువంటి ఆలోచన, ప్రయత్నము జరిగినట్లు తెలిసే సైన్యం ఇప్పుడు ఈపని చేసినట్లుకొందరు చెబుతున్నారు. ఏది ఏమైనా అరబ్ ప్రపంచంలో ప్రచలితం అవుతున్న భావ ప్రవాహానికి, పరిస్థితులకు ఎదురు ఈదే ప్రభుత్వం ఏదీ ఎంతో కాలం నిలవలేదు.

సైన్యం ప్రజల తాలూకు వ్యవహారాలలో, ముఖ్యంగా ప్రజల ఓట్లతో ఎన్నికయిన పార్లమెంటులు, ప్రభుత్వాల వ్యవహారాలలో, జోక్యం పెట్టుకోవడం సబబు కాని మాట నిజమేఅయినా, అరబ్ దేశాలలో ఇట్టి ఏర్పాటు సాగినచ్చే పరిస్థితులింకా ఏర్పడలేదు. ఈజిప్టులో నేమి, ఇరాక్‌లోనేమి ఏర్పడిన ప్రభుత్వాలు ఇట్లా సైన్యం విప్లవం తీసుకురానడంద్వారా ఏర్పడినవే. అయితే అక్కడ విప్లవంతెచ్చిన సేనానులే అధికారంలోవుండి, తమవిధానాలను అమలుజరుపుతున్నారు; సిరియాలో అట్లా జరగలేదు. సైన్యం అధికారాన్ని పౌర ప్రతినిధులపరం చేసింది. వారు విప్లవవ్యతిరేకంగా వ్యవహరించారు. సైన్యం వారిని కూలద్రోసింది. ఇంతవరకు బాగానే వుంది. ఇక ఇప్పుడు ఈ సైన్యం కూడా అటు ఇరాక్, ఇటు ఈజిప్టులలో లాగానే ప్రజా ప్రభుత్వాలను నెలకొల్పి, ప్రజల క్షేమంకోసం, అరబ్ రాజ్యాల సమైక్యతకోసం పనిచేస్తేబాగుంటుంది.

వర్జినియా పొగాకు రైతులకు రిజర్వుబ్యాంకు బిలియనుసౌకర్యం

మరోప్రయత్నంచేస్తామనిఆర్థికమంత్రిహామీ

సహకారసంఘాలద్వారా సరుకు విక్రయం చేయాలన్న షరతుకు రైతుల విముఖత

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 30:

గుంటూరు జిల్లాలో వర్జినియా పొగాకు పండించే రైతులకు రిజర్వుబ్యాంకు ద్వారా ఋణాలు లభించే పథకము అమలు అయ్యేట్లు మళ్ళీ ప్రభుత్వము యత్నిస్తుందని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ శాసనసభలో ద్రవ్య వినియోగ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానముగా చెప్పారు. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ద్రవ్యవినియోగబిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇల్లా చెప్పారు: "పొగాకుపంటవేసే రైతులకు రిజర్వుబ్యాంకువారు ఋణాలకు, ఎరువులకు సహాయం చేస్తామన్నారు. విక్రయం సహకార సంఘాలద్వారా జరగాలని నిబంధనవుంది. ఒంగోలు ప్రాంతములో ఇది అమలు చేయబడుతుంది. యకరానికి 200-250 అప్పులు ఇవ్వడానికి వప్పుకున్నారు. వ్యాపారముచేసే వర్తకులు కొందరు వున్నారు. రైతులే సహకార సంఘాలద్వారా విక్రయం జరగటానికి అభ్యంతరము తెలిపినందున ఆ పథకమే పడిపోయింది.

శ్రీ నాగిరెడ్డి: ప్రభుత్వమే కొనకూడదా?

ఆర్థికమంత్రి: ప్రభుత్వమే సహకార విక్రయసంఘాల ద్వారా చేస్తామంటే అడ్డు పెట్టారు. మళ్ళీ ప్రభుత్వము ఇంకోప్రయత్నము చేస్తుంది. ఎరువులు ఇవ్వండి, డబ్బు ఇవ్వండి-మా ఇష్టము వచ్చినట్లు అమ్ముకుంటాము అనే దానికన్న సంఘాలద్వారా అమ్మితే మంచిదని చెపుతున్నాను.

మూడో ప్రణాళికలో ఎరువుల సరఫరా బాగా జరుగుతుందనుకుంటాను. రివిన్యూశాఖవారు బకాయిలున్నాయి. వాళ్లు గట్టిగా చేయకపోతే వారిని వుద్యోగమునుండి తొలగిస్తే బాగుపడనవసరములేదు.

'శాశ్వత క్షామనివారణనూర్చి నిన్న చెప్పాను. మనరాష్ట్రానికిరికి, 890 చదరపు మైళ్ళు కొరత ప్రాంతమనీ, 140 లక్షల ప్రజలు సుఖమారుగా ఇందులో వున్నారనీ లేఖ తేలింది. వీరికి వ్యవసాయం, పశుగణాభివృద్ధి కార్యక్రమాలు వున్నాయి, పైలట్ ప్రాజక్టులుగా ఇవి అమలు చేస్తాము. జీపరకొండ, అందోల్, గద్వాల, మంథెన, పరిగి, పతికొండ, రాయచోటి, వాయలపాడు, కల్యాణదుర్గం, మదనపల్లి, ధర్మవరం, దర్శి, పాడిలి తాలూకాలలో 7 కోట్ల 26 లక్షలు వ్యయం చేస్తాము.

నదీజలాల విషయంలో ప్రభుత్వము గట్టిగానే వుంటుంది.

నెల్లూరులో చాలా భాగము నీటిసరఫరాపథకం బాగుచేయబడుతోంది.

డ్రయినేజి ఎవరూ అపలేదు.

ఎక్కువ ఖర్చుఅయిందని శ్రీ విశ్వనాథంగారు అన్నారు. ఎక్కువఖర్చు పూర్తిగా అపడము సాధ్యముకా.

శ్రీ సుందరయ్య: యథేచ్ఛగా ఖర్చు చేసి అదనపుఖర్చు చేస్తామనడం మంచిది కాదు. రాజ్యాంగము వప్పకోదు.

ఆర్థికమంత్రి: ఎక్కువఖర్చు చేస్తామనే దృష్టిలోనే పోతున్నామని నేను అనలేదు. వ్యయం అనివార్యమైనప్పుడు అవుతున్నాయి. అప్పుడు సభవారిదగ్గరకు వస్తూనేవున్నాము.

శ్రీ సుందరయ్య: అదనపుఖర్చు విషయం నేను కాదనను. ఏడాది పూర్తి అయ్యేలోపునే అదనపు ఖర్చుకోసము సభవారిదగ్గరకు రండి కేటాయించిన దాన్నిమించి ఖర్చుచేయరాదు. రాగూడదు. రావడము రాజ్యాంగవిరుద్ధము.

ఆర్థికమంత్రి: మేము దాన్ని ఒక మాత్రముగా చేయడములేదు.

శ్రీ విశ్వనాథం: 100% మంజూరు లేకుండా ఖర్చుచేశారు. ఇది అసమంజసము. ముందు అల్లాచేయకండని చెప్తే నీతి దెబ్బతింటుందని అంటున్నాను.

ఆర్థిక మంత్రి: అల్లాగే చూస్తామండి.

"కాంగ్రెసువారు దౌర్జన్యాలు చేస్తున్నారని ప్రతిపక్ష సభ్యులొకరు అన్నారు. నల్లొండ జిల్లాలో కమ్యూనిస్టులు ప్రజలను బ్రతకనివ్వడము లేదని విన్నాను. ఎవరూ దౌర్జన్యాలు చేయరాదనే నా మనవి."

"భారతి గూడెంలోను, విశాఖపట్నంలోను ఎరువుల కర్మాగారం త్వరగా పనిచేస్తాయని ఆశిస్తున్నాను.

శ్రీ నాగిరెడ్డి: మూడవప్రణాళికాంతానికి ఎరువులఫాక్టరీ పనిలోకిరాదని మంత్రి శ్రీ కాసి రెడ్డిచెప్పారు. మరి మనది అందులో ఒకటేమోనని నా భయం.

ఆర్థికమంత్రి: 1964 లో పనిలోకి వస్తాయనుకున్నాము. వస్తుందనే నా ఆశ.

శ్రీ సుందరయ్య: ఇంకా స్థలసేకరణే అడ్డుపడిందని వింటున్నాము. 64కు ఎల్లా సాధ్యమౌతుందండి.

ఆర్థికమంత్రి: వీలైనంత పనిచేస్తున్నాము. శ్రీకాకుళము గోసువార పరిక్రమ కర్మాగారాన్ని ఎవరైనా పెడితే ప్రభుత్వము సహాయంచేస్తుంది.

శ్రీ నాదిలాల: నాగార్జున సాగర్ ప్రాజక్టుక్రింద ఆరుమాసాలనుంచి బకాయిలున్నాయి.

మంత్రి: అరువులు పెద్దకాలంకాదు లెండి, కొన్ని పనులాళ్లు రద్దుచేసే అన్ని బకాయిలు రద్దు అవుతాయనికోరాదని మంత్రి అన్నారు.

ద్రవ్య వినియోగబిల్లుకు సభవారు ఆమోదము తెలిపారు.

సమావేశాన్ని మధ్యాహ్నం 4 గంటలకు సభాపతి వాయిదా చేశారు.

అర్జెంటీనా కొత్త అధ్యక్షుడుగా గైడో ప్రమాణస్వీకారం

సైనికప్రభుత్వం ఏర్పడకుండా సెనెట్ చర్య: సైనికాధికారవర్గాల విస్మయం

బ్యూనస్ ఎయిరెస్, మార్చి 30:

సైనిక ప్రభుత్వం ఏర్పడకుండా వారించేందుకు, సేనాధిపతి సంకల్పానికి విరుద్ధంగా ఆర్జెంటీనా సెనెట్ అధ్యక్షుడు శ్రీ జోస్ మారియాగైడో ఆర్జెంటీనా తాత్కాలిక అధ్యక్షుడుగా గత రాత్రి ప్రమాణస్వీకారం చేశారు.

ఈ ప్రమాణస్వీకారోత్సవం ఇక్కడి సుప్రీంకోర్టు భవనాలలో కుప్తంగా జరిగింది. శ్రీ గైడో గత సోమవారంనాడు మాజీ అధ్యక్షుడు శ్రీ ఫ్రాండిజీ ఏర్పాటుచేసిన మంత్రిమండలిని ప్రభుత్వ భవనంలో సమావేశం కావలసిందని ఆదేశించారు. సేనాదళాధిపతి జనరల్ రాల్ పోంగి మరొక ప్రమాణస్వీకారోత్సవంలో అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేశారని వెలువడిన వార్తలను రక్షణశాఖ అధికారులు ఖండించారు.

శ్రీ గైడో చేత ప్రమాణస్వీకారం చేయించిన శ్రీ బస్విల్ చాఫోను అరెస్టు చేశారన్న వార్తలనుకూడ వారు ఖండించారు.

సెనెట్ రహస్య సమావేశంలో శ్రీ గైడోరుచ్ అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేయించాలని తీసుకున్న నిర్ణయాన్ని దేశం సైనికపాలకుల చేతులోకి పోతుందేమో అన్న భయంతో వెంటనే అమలుజరిపించారని శ్రీ గైడో మిత్రులు వెల్లడించారు.

శ్రీ గైడో నేటి మధ్యాహ్నంనుండి దళబాధ్యతలు స్వయంగా స్వీకరించగలరని అధ్యక్ష కార్యాలయం ప్రకటించింది.

తాము పూర్తిగా స్వంతబాధ్యతల పై ప్రమాణస్వీకారం చేశామనీ రాజ్యాంగానికి బద్ధేయులై ఉండగలమనీ శ్రీ గైడో పత్రికావిలేఖరులతో అన్నారు.

శ్రీ ఫ్రాండిజీకి చిరకాలం మిత్రుడైన శ్రీ గైడో తాత్కాలిక అధ్యక్షునిగా పదవీస్వీకారం చేయటం అంటే శ్రీ ఫ్రాండిజీ ఇంకా చట్టసమ్మతమైన అధ్యక్షునిగా కొనసాగుతున్నట్టే నని ఇక్కడి పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

మీకు సాయుధ దళాలవారి మద్దతు ఉందా అని ప్రశ్నించగా శ్రీ గైడో 'వారు తమ బాధ్యతను గుర్తించినవారు. ఆ నిశ్చయం పైనే నేను విశ్వాసం ఉంచాను, ఏ సైనికాధికారితోనూ నాకు సంబంధాలులేవు' అని ఆయన అన్నారు.

శ్రీ గైడో 30 రోజులపాటు పూర్తి అధికారాలు కలిగివుంటారనీ ఆ తరువాత త్రిసభ్య సమావేశం అమలులోకి వస్తుందనీ స్మృతికా వార్తలు వెల్లడిస్తున్నాయి.

సైన్యాధికారులు నిన్న వుదయం అధ్యక్షుడు ఫ్రాండిజీని పదభ్రష్టుణ్ణి చేశారు. ఆయన అధ్యక్ష భవనంనుండి భార్యతోనూ, అంతరంగిక మిత్రులతోనూ కలసి కొందరు ఉన్నత నౌకాదళాధికారులు వెంటరా వెలికి నడిచారు. సాయుధ గస్తీదళాలు నాలుగుకార్లలో ఆయనను విమానాశ్రయానికి అనుసరించాయి. అక్కడ నుండి నౌకాదళానికి చెందిన ఒక విమానం ఆయనను ఖైదీలను నిర్బంధించే మార్టిన్ గోర్సియా దీవికి కొనిపోయింది.

శ్రీ ఫ్రాండిజీ చివరివరకూ అధికారాన్ని అంటిపెట్టుకొని ఉన్నాడు. ప్రవాసంలో ఉన్న మాజీ నియంతజాన్ పెరాన్ మద్దతుదారులు ఎన్నికలలో గెలిచిన ఫలితమే రాజకీయ సంక్షిప్త పరిస్థితికి దారితీసి తుదకు ఫ్రాండిజీపదచ్యుతి సంధారు.

ఇదిలా ఉండగా ఉద్యమకునిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ గైడోను సాయుధదళాలు గుర్తించటంలేదని విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకూ అర్జెంటీనాతో సంబంధాలు నిలుపుచేసినట్లు ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి వెల్లడించారు.

నేటి ఉదయం పూలు, కార్యాలయాలు పాఠశాలలు మామూలుగానే పనిచేశాయి.

ప్రస్తుతం దక్షిణమెరికాలో పర్యటిస్తున్న ఎడింబరో ప్రభువు తమ అర్జెంటీనా పర్యటనలో నాలుగురోజులు తగ్గించుకున్నారు.

కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజికి 5 లక్షలు గ్రాంటు

కేంద్రప్రభుత్వం మంజూరు

కాకినాడ, మార్చి 29: స్థానిక రంగరాయ మెడికల్ కాలేజికి సహాయంగా ఈ ఏడాదికి అడ్‌హాక్ గ్రాంటుగా 5 లక్షలు మంజూరు చేసినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖనుండి తెలియవచ్చిందని డా॥ ఎం. వి. కృష్ణారావు నేటిరాత్రి యిక్కడ సెల్లడించారు.

డా॥ కృష్ణారావు మెడికల్ కాలేజిని స్థాపించిన 'మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ' (వైద్య విద్యా సంఘం) డైరెక్టరు.

భారత ప్రభుత్వము మంజూరుచేసిన యీ సహాయగ్రాంటును కాలేజిపై చేసే పెట్టుబడి ఖర్చుక్రింద వినియోగింపబడుతుంది. మెడికల్ కాలేజీలో మరో 5 సీట్లు కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసే అభ్యర్థులకు కాలేజ అధికారులు యివ్వాలని, అలాగైతేనే గ్రాంటు చెల్లింపబడుతుందని ప్రభుత్వం షరతుపెట్టింది.

ప్రభుత్వం యిలాగే గత రెండేండ్లు 5 లక్షల చొప్పున రంగరాయ మెడికల్ కాలేజికి అడ్‌హాక్ గ్రాంట్లను మంజూరు చేసింది.

"స్వచ్ఛంద వైద్యకళాశాలలకు ఆర్థిక సహాయము చేసేందుకు భారత ప్రభుత్వము ముందుకు రావడము సంతోషకరమైన శుభసూచన. మూడవ ప్రణాళికాకాలంలో ఈ విధానాలను ప్రభుత్వము కొనసాగిస్తుందని ఆశిస్తున్నాము. వైద్య విద్యారంగంలో స్వచ్ఛంద కృషికి ప్రోత్సాహకరంగా ఉదారమైన విధానాన్ని అవలంబిస్తున్నందుకు కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్‌కు మేము కృతజ్ఞులము" అని డా॥ ఎం. వి. కృష్ణారావు చెప్పారు. (స్వ. వి.)

మద్రాసు శాసనసభ సభాపతిగా విరోధిగా ఎన్నికకానున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. వెల్లప్ప పాండ్యన్.

ప్రావిడెంట్ ఫండ్‌పై వడ్డీరేటు

మార్చరాదని ప్రభుత్వానికి సిఫారసు

న్యూఢిల్లీ, మార్చి 28: ప్రావిడెంటు ఫండుపై ప్రస్తుతం చెల్లించే 3¾ శాతం వడ్డీరేటు 1961-62 లోకూడా అలాగే వుంచాలనీ, సభ్యుల ఖాతాలకు అదిధంగా జమకట్టాలనీ ఉద్యోగుల ప్రావిడెంటుఫండు భర్తీకర్తల మండలి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సుచేసింది. కేంద్ర కార్మికశాఖ సంయుక్త కార్యదర్శి, మండలి అధ్యక్షుడు, అయిన శ్రీ యస్. యస్. ఘటర్జీ అధ్యక్షత వహించారు.

యజమానులు తమవంతు పూర్తిగా చెల్లించని సందర్భాలలో సభ్యులకు లేదా వారి వారసులకు చెల్లించవలసి వచ్చే ప్రావిడెంటుఫండును రిజర్వు నిధి నుంచి తీసి చెల్లించాలన్న ప్రతిపాదనను ఆమోదించారు. ఇలా చెల్లించడం వలన సభ్యులకు ఎంతో మేలు జరుగుతుంది. నిర్ణీతకాలం వారు వేచివుండవలసనవసరంలేదు.

సమావేశంలో ఉద్యోగుల, యజమానుల, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల, ప్రతినిధులు పాల్గొన్నారు.

గోవా మహారాష్ట్రలో విలీనం కావాలి

గవర్నర్ అభిప్రాయాలపై రాజ్యసభలో వచ్చిన ప్రశ్నలకు మంత్రుల సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 28: గోవాలోని ఇతర ప్రాంతాలలో ఉన్న ఆర్థిక వ్యవస్థను గోవాలోకూడా ప్రవేశపెడుతున్నారన్న ఆరోపణను భారత విదేశీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు రాజ్యసభలో ఖండించారు.

గోవా మహారాష్ట్రలో చలీనం కావాలదని మహారాష్ట్రగవర్నర్ తమ శాసనసభా ప్రారంభ ప్రసంగంలో వెల్లడించిన అభిప్రాయాలతో తమకు సంబంధంలేదనీ, గోవాను కేంద్రపాలిత ప్రాంతంగా ఉంచటానికి తాము నిర్ణయించామనీ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు గోవా విషయంలో హక్కులున్నాయని అనటమే ఇందుకుగల కారణాలలో ఒకటి అనీ మంత్రి అన్నారు. గోవా కేంద్రపాలితప్రాంతంగా ఉంటుందని శ్రీ నెహ్రూ యిచ్చిన హామీని ఈ సందర్భంలో మంత్రి ప్రస్తావించారు. భారత ఆర్థిక వ్యవస్థను గోవాలో వెంటనే ప్రవేశపెడుతున్నారనటం సరికాదనీ గోవాకు భారత తోడుగల సంబంధాలదృష్ట్యా ఆ ఆర్థికవ్యవస్థ క్రమానుగతికంగా మారగలదనే విషయాన్ని గోవన్ వాయకులు ప్రతినిధి బృందమే అంగీకరించిందనీ మంత్రి అన్నారు.

గోవా విముక్తికి పూర్వం అక్కడి పారిశ్రామిక వేత్తలు చేసుకున్న ఒప్పందాలను ప్రభుత్వం మన్నించిందని ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్న పోర్చుగల్ బ్యాంకు ఉద్యోగులకు వీలు వెంట ఉద్యోగాలు కల్పించటం జరుగుతుందనీ మంత్రి అన్నారు.

మార్మగోవా నౌకాకేంద్రం వాటాలలో 75 శాతం పోర్చుగీసు ప్రభుత్వానిదనీ, ఈ సంస్థ చరాస్తులన్నీ లిస్టులలో ఉండటంవల్ల వాటిని కోల్పోవటం జరిగిందనీ హార్బర్‌లో ఉన్న యంత్రతదితర పరికరాలను పునరుద్ధరించి హార్బర్‌ను అభివృద్ధిచేయటం జరుగుతున్నదనీ మంత్రి అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ మహారాష్ట్రులు గోవా కావాలని కోరినంతమాత్రాన గోవాను వారికి దత్తం చేసినట్లు కాదనీ, గోవా భవిష్యత్తు నిర్ణయించవలసినది పార్లమెంటు అనీ, గోవాప్రజల నాంపన ప్రభుత్వం అలక్ష్యం చేయగలదని తాము అనుకోవటంలేదనీ, ఈ విషయంలో ప్రధాని చేసినప్రకటనకు అందోళనచెంద వగత్యం లేదని వివరిస్తున్నదని అన్నారు.

గోవా పరిపాలనా వ్యవస్థలో మార్పులు

పాంజిమ్, మార్చి 29: భారతి చర్యకు పూర్వం గోవాలో కొన్ని అధికారాలు గల పాలకాధికారులకు ఏప్రిల్ రెండవ తేదీనుండి (అంటే నూతనార్థిక సంవత్సరారంభంనుండి) తిరిగి ఆ అధికారాలు అప్పగింత పెడుతున్నారు.

ఇంతేకాకూ గోవా జిల్లా సివిల్ అడ్మినిస్ట్రేటర్ కుగల అధికార బాధ్యతలను ఏప్రిల్ 2 నుండి సివిల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ నిర్వహిస్తారు.

స్థానిక పాలకాధికారులకు తిరిగి అధికారాలు దత్తం చేయటం ఏప్రిల్ నుండి పరిపాలనా వ్యవస్థలో తీసుకొనవలసినకు మార్పులలో ఒకభాగం.

గోవా జిల్లా సివిల్ అడ్మినిస్ట్రేటర్ పదవిని రద్దుచేశారు. ఇంతవరకూ ఈ పదవిలో ఉన్న శ్రీ జయరామన్ తిరిగి మైసూరు వెళ్ళిపోతున్నారు. ఇంతవరకూ గోవాలో పనిచేస్తున్న ఇద్దరు ఐ. ఎ. ఎస్. అధికారులూ, ఇద్దరు అడిషనల్ సివిల్ అడ్మినిస్ట్రేటర్లు, 7 గురు తాసిల్దారులుకూడ తమ తమ పాత ఉద్యోగాల్లో చేరటానికి స్వరాష్ట్రాలకు వెళ్తున్నారు.

ఏప్రిల్ 2 తరువాత గోవా ప్రధాన పాలకాధికారికి ప్రక్క రాష్ట్రాలలోని అనుగుణ తాసిల్దారులుమాత్రం సహాయకారులుగా ఉంటారు.

ఇంతవరకూ అదనపు సివిల్ అడ్మినిస్ట్రేటర్లూ తాసిల్దారులూ నిర్వహించిన బాధ్యతలను జిల్లా పాలకాధికారులు నిర్వహిస్తారు.

పాకిస్తాన్‌పై 1½ లక్ష పరువునష్టం దావా

శ్రీలంక ఆర్థిక మంత్రి చర్య

కొలంబో, మార్చి 29: "సైనికవిప్లవం సందర్భంలో శ్రీ ఫెలిక్స్ బండారనాయకే (ఆర్థికమంత్రి), పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ గారికి తీవ్రక ఆజ్ఞలిచ్చారు." అని ప్రస్తుతము నిర్బంధములో వున్న డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ సి. వి. దిస్సానాయకే విచారణ సందర్భంలో వెల్లడించారని యూనైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడు శ్రీ జె. ఆర్. జయవర్ధనే ప్రకటించినట్లు 'సిలన్ డెలీ న్యూస్' పత్రిక ప్రచురించినందుకు శ్రీలంక ఆర్థికమంత్రి శ్రీ ఫెలిక్స్ బండారనాయకే సిలన్ ఆబ్జర్వేయర్ డెలీ న్యూస్ పేపర్సు కంపెనీపై రు 1½ లక్షల పరువునష్టానికిదావా వేశారు.

'సిలన్ డెలీ న్యూస్' పై కంపెనీకి చెందినది.

పై న్యూస్ పేపర్సు కంపెనీ తమపై స్వప్రభావంతోనే పై ఆరోపణాపూర్వకమైన ప్రకటనను ప్రచురించిందని, ఆ ప్రకటన తన వ్యక్తిగతమైన, రాజకీయ ప్రతిష్ఠకు చెప్పలేనంతకీడు కలించిందని శ్రీ ఫెలిక్స్ బండారనాయకే దావాలో పేర్కొన్నారు.

ఇదివరకు సైనిక విప్లవంలో అనుకూలురులుగా యెంచబడిన వారి విచారణత్వరలో జరుగుతుందనీ, అటార్నీ జనరల్ డిపార్టుమెంటు జరుపుతున్న దర్యాప్తులు పూర్తి కావస్తున్నవనీ, విచారణ ప్రారంభమయ్యేముందు పూర్తి వివరాలు ప్రకటింపబడుతవని న్యాయశాఖ మంత్రి శ్రీ క్యామ్ పి. సి. ఫెర్నాండో నేడు శ్రీలంక ఎగువసభలో చెప్పారు.

సెకండరీ దశవరకూ ఉచితంగా విద్యాబోధన

ప్రభుత్వ లక్ష్యం: స్తోమతుబట్టి క్రమంగా అమలు జరపగలమని మంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 29:

సెకండరీవిద్యవరకు ఉచితము చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు యోచిస్తున్నారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ విషయాన్ని శాసనపరిషత్‌లో వెల్లడించారు.

ప్రస్తుతము 8 వ తరగతివరకు విద్యాబోధన ఉచితముగా వుందనీ ఈ సౌకర్యమును ఆర్థికస్థితినిబట్టి తరగతులవారీగా సెకండరీదశ వరకు పొడిగించాలనే దే ప్రభుత్వ లక్ష్యమని విద్యామంత్రి అన్నారు.

జలవిద్యుత్ వినియోగానికి సమగ్ర పథకం

తృతీయ ప్రణాళిక క్రిందకు రాని విద్యుత్ కేంద్రాలను పరిశీలించి ఆంధ్రప్రదేశ్‌లోని జలవిద్యుత్ సంపద వినియోగమునకుగాను ఒక బృహత్ ప్రణాళికను తయారుచేయనున్నట్లు ఇరిగేషను విద్యుత్ శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రశ్నోత్తరాలసమయంలో శాసనపరిషత్‌కు తెలియజేశారు. ధర్మల్ ఉత్పత్తి, పంపిణీ కేంద్రాలు ఈ ప్రణాళికక్రిందకు రావన్నారు.

సైబీరియా విశ్వవిద్యాలయంలో సాంస్కృతి విభాగాలనుకూడా అభివృద్ధిచేయాలని దాని ఉపసంఘం సూచించింది.

లేఖలు

యమ్. ఏ. బి. ఇడి. ఉపాధ్యాయుల జీతాలు

ఆర్యా, 17-8-62 న ఒక యమ్. ఏ. బి. ఇడి. పోస్టుగ్రాడ్యుయేటు ఉపాధ్యాయుల ప్రమోషను గూర్చి మీకు లేఖ వ్రాశారు. వారు చెప్పిన విషయము చాలా సమంజసమైనది. ప్రమోషను విషయము అటుండనిచ్చి కర్నూలు పరిషత్తులో రెండు సంవత్సరములనుండి ఇంతేకథకు పోస్టుగ్రాడ్యుయేట్ అసిస్టెంట్స్‌కు వారికి ఇవ్వవలసిన రూ 150 జీతము ఇవ్వడములేదు. సర్టిఫికెట్ కోర్సులలో నెగ్గిన ఉపాధ్యాయులు రూ 15 లు అలవెన్సియిస్తున్నారు. ఇంజినీరింగ్ కన్‌స్ట్రక్టర్లకు, అగ్రికల్చరు డెమాన్‌స్ట్రేటర్లకు రూ 150 స్కేలు ఇచ్చుచున్నారు. కాని పై ఉపాధ్యాయుల వలెనే 11 వ తరగతికి, 12 వ తరగతికి బోధించు యమ్. ఏ. బి. ఇడి. టీచర్లకు జి. ఓ. ప్రకారము రూ 150 స్కేలు ఇవ్వవలసి వున్నప్పటికీ ఇంతవలకు మంజూరు చేయలేదు. తిరిగి పరిషత్తు లన్నిటిలో ఇచ్చుచుండగా ఈ పరిషత్తు ఉపేక్ష వహించియుండుట కడు శోచనీయము. రూ 90 స్కేలుతో వారు ఈ కష్టకాలములో యెట్లు గౌరవముతో జీవించగలరు? కావున ప్రభుత్వమువారు, జిల్లా పరిషత్తు వారు వీలైనంత త్వరలో యమ్. ఏ. బి. ఇడి. ఉపాధ్యాయులకు రూ 150 స్కేలు మంజూరు చేతురని ప్రార్థించుచున్నాను.

ఒక బాధితుడు,
(ఎమ్మిగనూరు).

* * *

ఎస్. ఎస్. ఎల్. సి. రెండవ సంస్కృత ప్రశ్నపత్రము

ఆర్యా, ఈ మార్చిలో జరుపబడిన "ఓరియంటల్ ఎస్. ఎస్. ఎల్. సి. సంస్కృత ప్రశ్న పత్రములలో రెండవది పరీక్షార్థులకు పూర్తిగ వసంతప్తిని కల్గించినది. రెండు సంవత్సరములకోర్సుకు "ప్రతిపాదార్థీయము" లో మొదటి రెండు ప్రశ్నలకు 'ఛాయాసు' లేకపోవుటయే దీనికి కారణము. ఇతర సబ్జక్టుల ప్రశ్న పత్రములలో స్థిరత్వమును పొందిన పద్ధతి ఈ ప్రశ్నపత్రములోని "ప్రథమభాగము"లో లేదు. 1961 మార్చి కొక విధముగను, అక్టోబరునకు మరియొక విధముగను, '62 మార్చికొంకొక విధముగను ఉన్నది. ఈ విధముగ మార్చు చెందుచున్న పద్ధతిగల ఈప్రశ్నపత్రము విద్యార్థుల కాందోళన కలించుచున్నదనుట సత్యదూరమగాదు. కనుక సంస్కృత భాషాధ్యయనకై యువిరళకృషి సల్పుచున్న విద్యాశాఖాధిపతులు, పరీక్షాధికారులు నికముం దీలోటు పూరించుచు ప్రస్తుతము విద్యార్థులయెడ నౌదార్యము చూపగలరని యాశించుచున్నాను.

—జి.ఎ.బి.ఎస్, అప్పలాచార్యులు,
(సంస్కృత పండితుడు అన్నవరం.)

* * *

'వెల్‌ఫేర్' స్కాలర్ షిప్పులు

ఆర్యా, ప్రతి సంవత్సరము 'వెల్‌ఫేర్' డిపార్ట్‌మెంట్‌వారు అర్హులకు నిస్సుకబడిన, షెడ్యూల్డ్ తెగలవి విద్యార్థులకు స్కా

అణ్వస్త్ర పరీక్షలపై అగ్రరాజ్య ఉపసంఘంలో ప్రతిష్టంభన

చర్చల వైఫల్యానికే అమెరికా పూనుకున్నట్లు రష్యా ఆరోపణ

జెనీవా, మార్చి 30.

రష్యా పాశ్చాత్యవర్గాలమధ్య తీవ్రమైన ఆరోపణ ప్రత్యారోపణా సంఘర్షణలను మినహాయించి నిన్న నిక్కడ సమావేశమైన మూడురాజ్యాల అణ్వస్త్ర ఉపసంఘం చర్చలలో ఎట్టి పురోగతి కలుగలేదు. ఈ ఉపసంఘం వ్యవహారాలు తనిఖీ మర్తులవద్దకువచ్చి పూర్తిగా స్తంభించిపోయాయి.

"అమెరికా అణ్వస్త్ర పరీక్షలకు సంసిద్ధమైవుండి నిరాయుధీకరణ సమస్యకన్నా విస్ఫులంచేయాలని చూస్తున్న దాని నిజాయితీ సమావేశంలో రష్యా ఆరోపించింది. ఇందుకు బ్రిటను సమర్థనమిస్తూ యీ ఆరోపణ "అత్యంత గర్హనీయమైనదని, శోచనీయమని" ఖండించింది.

రెండున్నర గంటలపాటు తీవ్రంగా జరిగిన యీ సమావేశంనుంచి బయటికి వస్తూ శ్రీ సారాపిక్స్ రష్యా ప్రతినిధి తమ సమాలోచన చెట్టి ప్రగతిగా సాధించలేక పోయాయని చెప్పారు "మేము మా వాదాన్ని బలపర్చుకొనగాను [illegible] పక్షపాతులు కొనసాగించారు [illegible] ప్రత్యేకంగా ఇందుకు [illegible] తీసుకుని తోడ్పడవలసి వున్నది" అని ఆయన చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు "మాకు సంబంధించినంతవరకూ మావిధానం చేటుచెల్లంగావుంది. అది మూడు రాష్ట్రాలు, అంగీకరించినవిధంగా ఉద్దేశపూర్వకంగా యీ సమావేశాలను అపంపూర్తిగా ముగించాలని కోరుకున్నారు. ఇందులో మాకు సంకోచదోషం లేదు. అంతేగాక మారెందుకు వీటిని నిష్ఫలం చేయాలనుకుంటున్నారో రాయాలా తెల్పుకోడమేం కష్టంగాదు."

17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశంలో నిన్న అమెరికా "నిరాయుధీకరణంధి కై ఒక ఉపోద్ఘాతిపాకంతో సహాయిదాను సమర్పించి దానిపై చర్చలను జరపాలని చేసిన మూడవసారి రష్యా ఆక్షేపించింది.

ఇట్టి ఉపోద్ఘాత - ముసాయిదాకు అంగీకరించే ప్రతిపాదనలు తమతిని మూడు సలను ప్రతిపాదనలను పోమవారం ఉదయానికల్లా, సమావేశం యొక్క సహకార్యదర్శులకు అందించాలని కోరడమైనది. అమెరికా రష్యాలకు చెందిన సహకార్యదర్శి లిఖువురా ఈ వుత్తరములను పరిశీలించి ఉపోద్ఘాతం కూడా యిందుకు వచ్చే బుధవారానికల్లాతయారుచేస్తారు.

ఇందుకై అమెరికా చేసిన మూడవసలు వీటిని రష్యా విదేశాంగ ఉపమంత్రి శ్రీ జోరిన్ ఆమోదించారు.

(1) అంతర్జాతీయ ఒడంబడికలన్నీ రాజ్యాలు అమలుజరపాలి ఉద్రిక్తతకు కారణం కాగల ఎట్టి చర్యలకు పూనకోవరాదు.

(2) నిరాయుధీకరణం సమ్మతమైన ప్రక్రియల ద్వారా రూపొందాలి. తిగా చాలను సమితి ప్రణాళికకు అనుగుణముగా పరిష్కరించుకోవాలి

దేశాయి సూచన

ఈ సమావేశం వ్యవహారాలను చూసేటందుకు అమెరికా రష్యాల సహకార్యదర్శులతో పాటు మరొక ఇద్దరు లేదా పలువురు సభ్యులుగా వుండే ఒక ముసాయిదా సంఘాన్ని ఏర్పాటు చేయాలని భారత ప్రతినిధి శ్రీ దేశాయి కోరారు.

ఉపోద్ఘాత ముసాయిదాలో మూడవ కళ్యాణానికై వినియోగింపబడే సమితి శాంతి సేన ఒకటి వుండాలి అనే విషయాన్ని ఉదహరించాలి అని బ్రిటిష్ మంత్రి శ్రీ జోసెఫ్ గాడ్బెర్ ప్రతిపాదించారు గాని తటస్థ ప్రతినిధులు ఎవ్వరూ అందుకు మద్దతు నివ్వలేదు

ఈ ముసాయిదా ఉపోద్ఘాతంలో సమావేశ ప్రధాన లక్ష్యం ప్రతిబింబించాలని అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ అభిప్రాయపడ్డారు. "స్వతంత్ర రాజ్యాలుగల స్వేచ్ఛా భద్రతల కాలవాలమైన, అంతర్జాతీయ స్థాయి, ప్రమాణములగల ప్రపంచం అందులో అంతర్జాతీయ కంట్రోలుకు లోనై పూర్తి నిరాయుధీకరణం" వుండాలని దానికే యీ ముసాయిదా ఉపోద్ఘాతం రూపొందించాలని ఆయన అన్నారు.

బెర్లిన్ రష్యా ప్రతిపాదనలుగాని అమెరికా సూచనలుగాని యీ ఉపోద్ఘాత ముసాయిదాకు సంతృప్తికరంగా లేనందున దాని ఆధారంగా చర్చించడమే శ్రేయస్కరమని, కెనడా ప్రతినిధి శ్రీ బర్న్స్ అన్నట్లు తెలుస్తోంది.

కార్యదర్శులలో ఒకరైన శ్రీ జోరిన్ సభ్యులు చర్చలను ప్రసంగాలను పాద్యమైనంత క్లుప్తంగా ముగించాలని తద్వారా అనుకున్న వేళకి (జూన్ 1 వ తేదీ) సమితికి నివేదిక సమర్పించగలరు కాలమని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాటవపరీక్షల ప్రసక్తి లేదు. అది నేడు సర్వసభ్య సమావేశంలో చర్చించగలరని తెలుస్తోంది

శ్రీ చాగ్లా ఎన్నిక

బొంబాయి, మార్చి 29. లోగడ అమెరికాలో భారతి రాయబారిగా పనిచేసిన శ్రీ యం. సి. చాగ్లాతో సహా కాంగ్రెస్ అభ్యర్థులు అయిగురుగు, పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ అభ్యర్థి శ్రీ బి. కె. గయకొవాడ్, మహారాష్ట్ర శాసనసభనుంచి రాజ్యసభకు ఎన్నికైనారు.

ఆంధ్రలో రాజ్యసభ ఎన్నిక ఫలితాలు

ఓటింగు వివరాలు

హైదరాబాదు, మార్చి 29. ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియోజకవర్గము నుండి ఆరు రాజ్యసభ సభ్యులలో కాలంటిని కాంగ్రెసు గెల్చుకుంది మిగిలిన రెండింటిలో ఒకటి కమ్యూనిస్టుకు మరొకటి కమ్యూనిస్టులు బలపరచిన అభ్యర్థికి లభించాయి

ఎన్నికైన కాంగ్రెసువారు శ్రీమతి కె. అమ్మన్నరాజా, శ్రీ యస్. వరోత్తమరెడ్డి, శ్రీ వి. సి. కేశవరావు, శ్రీ కె. వెంకటరెడ్డి.

మిగతా రెండు సీటులకు కమ్యూనిస్టు శ్రీ పి. కె. కుమారన్, కమ్యూనిస్టులు బలపరచిన శ్రీ కె. వి. రఘుబాబ్రరెడ్డి.

ఇండిపెండెంటు అభ్యర్థులు శ్రీ కొమవాడ బాబిరెడ్డి, శ్రీ ఇ. భవానీప్రసాద్ ఓడిపోయారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు రాజ్యసభ సీటులకు ఎనిమిదిమంది అభ్యర్థులుపోటీ చేశారు.

ఓడిపోయిన స్వతంత్ర అభ్యర్థులు. ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ నియోజకవర్గాధ్యక్షులు శ్రీ భవానీప్రసాద్, శ్రీ బి. బాబిరెడ్డి (స్వతంత్రపార్టీ)

కాంగ్రెస్ అభ్యర్థులు నలుగురు మొదటి దఫా లెక్కింపులోనే ఎన్నికైనారు కమ్యూనిస్టు అభ్యర్థి-కమ్యూనిస్టులు బలపరచిన స్వతంత్రఅభ్యర్థి రెండవదఫా లెక్కింపులో ఎన్నికైనారు.

ఓటింగ్ వివరాలు:

శ్రీ కె. వెంగళరెడ్డి (50), శ్రీ ఎస్. వరోత్తమరెడ్డి (49), శ్రీమతి అమ్మన్నరాజా (44), శ్రీ వి. సి. కేశవరావు (44), శ్రీ కె. వి. రఘుబాబ్రరెడ్డి (37) శ్రీ పి. కె. కుమారన్ ( ), శ్రీ భవానీప్రసాద్ (31), శ్రీ . బాబిరెడ్డి (29)

ఈ అభ్యర్థులలో శ్రీ వి. సి. కేశవరావు ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు. శ్రీ కె. వెంగళరెడ్డి గుంటూరు జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వరోత్తమరెడ్డి లోగడ రాజ్యసభ సభ్యుడుగా ఉంటూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికకు మొదటి, తమ సభ్యత్వానికి రాజీనామాయిచ్చారు. శ్రీమతి అమ్మన్నరాజా రద్దుచేయబడిన శాసనసభ సభ్యురాలు.

శ్రీ పి. కె. కుమారన్, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు. శ్రీ కె.వి. రఘుబాబ్రరెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేటు.

మద్రాస్ శాసనసభ సభాపతి ఎన్నిక

పోటీచేయకూడదని డి. యం. కె. నిర్ణయం

మద్రాస్ మార్చి 29 - మద్రాస్ శాసనసభ సభాపతి, ఉపసభాపతి పదవులకు పోటీపెట్టకుండా వుండాలని శాసన సభలో ప్రధాన ప్రతిపక్షము ద్రవిడకుళగ్రెస్ట్రక్షణము నిశ్చయించింది. ఎన్నిక మార్చి 31 న జరుగుతుంది 207మందిగల సభ్యులుగలసభలో డి. యం. కె సభ్యులు 50 మందివున్నారు పోటీ పెట్టకపోవడానికి కారణాలనువివరిస్తూ ప్రతిపక్షనాయకుడు శ్రీ కె. అన్నాదురై ఒక ప్రకటన చేశారు.

విజయవాడ ఉపఎన్నిక

ఓటింగ్ వేళలు

హైదరాబాదు, మార్చి 29 విజయవాడ (దక్షిణ) నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరుగనున్న ఉప ఎన్నికకు పోలింగు, ఏప్రిల్ 15 ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 5 గంటలవరకు జరుగుతుంది.

పోలింగ్ కేంద్రాలు అన్నిటిలోను సర్వసాధారణ పద్ధతిలో ఓటింగు జరుగుతుంది

శ్రీ పి. వి. నరసింహారావు

హైదరాబాద్, మార్చి 29. న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఏప్రిల్ 1 న విజయవాడ దక్షిణాన అక్కడినుంచి మచిలీపట్నం కరణ్ఠగ పోరం బల్లి ఏప్రిల్ 3 న తిరిగివస్తారు.

స్ట్రెప్టోమైసిన్ ఫ్యాక్టరీకి నెహ్రూ ప్రారంభోత్సవం

భారత ప్రజకు, హిందూస్థాన్ యాంటీ బయాటిక్స్‌కు పెనీకానుకగా ప్రధాని వర్ణన

పింప్రి, మార్చి 29

వ్యాధి నిర్మూలనకు భారతదేశంలో ప్రప్రథమంగా ప్రారంభించిన భారీకంపెనీగా హిందూస్థాన్ ఆంటిబయాటిక్స్‌ను ప్రధాని నెహ్రూ నే డభివర్ణించారు.

215 ఎకరాల వ్యయంతో నిర్మించిన స్ట్రెప్టోమైసిన్ కర్మాగారానికి పారంభోత్సవం చేస్తూ ప్రధాన మంత్రి 'తన నూతన కర్మాగారం హిందుస్థాన్ ఆంటిబయాటిక్స్ సంస్థ కార్మికులు దేశానికి కిచ్చిన బహుమతి, అని అన్నారు.

అమెరికన్ సంస్థ యార్క్ కంపెనీ సాంకేతిక సహాయంతో కృషిచేస్తున్న హిందుస్థాన్ ఆంటిబయాటిక్స్ సంస్థ కార్మికులు నిర్మించిన నిధులతో ఈ నూతన కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో నిర్మించింది

హింగుస్థాన్ ఆంటిబయాటిక్స్ అధ్వర్యాన పడుస్తున్న పెన్సిలిన్ కర్మాగారం చాలా విజయవంతంగా పడుతున్నదని అంటూ ప్రధాని కొత్తకర్మాగారం కూడా జయప్రదంగా నిర్వహింపబడగలదనే ఆశాభావాన్ని వెల్లడించారు ఈ సంస్థలలో పనిచేసే కార్మికులు తాము చేస్తున్న ఉత్పత్తులు దేశంలోని వ్యాధి నివారణకు వినియోగితం కావు న్నాయనే విషయాన్ని గమనించాలనీ, ఎక్కడైతే పారపాటుజరిగినా దేశీయుల ఆరోగ్యానికి తీవ్రప్రమాదం సంభవించగలదనే విషయాన్ని పదేపదే గుర్తుంచుకోవాలనీ వ్యాయామైన ధరలకు మేలు రకం ఔషధాలను ప్రజలందచేయటానికి గాను సమర్థంగా పనిచేయాలనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ, వ్యాపారరంగాల మధ్య నిజానికి సంఘర్షణ ఎన్నడో అవకాశం లేదనీ, కొన్ని భారీపరిశ్రమలను చేబట్టి విస్తృతం చేయాలని ప్రభుత్వం తలపెట్టిందనీ, ఇలా జరగటం జాతీయ ఆర్థికవ్యవస్థ పెంపుదల కనుగుణమనీ ప్రధాని అన్నారు. వ్యాపార రంగంలో లాభసమంజస్థానే ముఖ్యం కాగలదనీ, అందువల్ల నిర్మాణంగా వ్యాపారరంగాన్ని పెంపొందిస్తే దేశీయ ఆర్థిక వ్యవస్థ వ్యాపారరంగ పారిశ్రామికుల దయాధర్మభిక్షపై ఆధారపడుతుందనీ అందువల్ల ప్రజలిబ్బందిపడకూడదని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలు కూడ లాభదాయకంగా పనిచేస్తున్నాయనీ, వీటివల్ల వచ్చే మేలు లాభం ప్రజాశ్రేయస్సుకే వినియోగితమౌతుందనీ ప్రధాని అన్నారు. వ్యాపారరంగంలో ఉత్పత్తి అయ్యే ఔషధాల ధర ప్రజలందుబాటులో ఉండదనికూడ ఆయన అన్నారు.

'తరగని మైన సంపదలు విజయం సాధించటానికి ఇతరులనుండి చాలా సహకారం అవసరం ప్రభుత్వరంగ సంస్థ అమెరికన్ వ్యాపార సంస్థనుండి సహకారం పొందుతున్నందుకు సంతోషిస్తున్నాను' అని ప్రధాని అన్నారు

భారత ప్రజాసేవ కమితం తూ కర్మాగారం స్థాపితమయిందనీ, ఈ విషయంలో ఇతరులకు సాయపడినందుకు శ్రీ నెహ్రూ అన్నారు.

గతంలోకన్నా ఇప్పుడు భారతీయులు పనుటు వయస్సు పెరగటానికి కొంత వరకూ మనంతీసుకున్న ఆరోగ్యచర్యలే కారణమని ప్రధాని అన్నారు

స్ట్రెప్టోమైసిన్ కర్మాగార స్థాపన వైద్య ఆరోగ్య రంగాలలో మరొక ముందడుగు అనీ, భారత అమెరికా సహకారాలలో పురోగతి అనీ ప్రధాని అన్నారు

స్ట్రెప్టోమైసిన్ కనుగొన్న డాక్టర్ వాక్స్‌మన్ మాతృకర్మాగార ప్రారంభోత్సవంలో పాల్గొనటం యెడల ప్రధాని హర్షాన్ని ప్రకటించారు

డా వాక్స్‌మన్‌తో పాటు భారత్‌లో సహకరిస్తున్న అమెరికన్ ఔషధోత్పత్తిసంస్థ అధ్యక్షుడు శ్రీ టిలొన్నార్ కూడ ఈ ఉత్సవానికి హాజరయినారు.

క్షయవ్యాధిపై సమర్థంగా పనిచేసే స్ట్రెప్టోమైసిన్ కనుగొన్న డాక్టర్ వాక్స్‌మన్ మాట్లాడుతూ త్వరలోనే క్షయవ్యాధిని పూర్తిగా నివారించగలమనే ధైర్యాన్ని శాస్త్రజ్ఞులీనాడందుపన్నారని అన్నారు. స్ట్రెప్టోమైసిన్ కనుగొన్నందుకు 1958 లో నోబెల్ బహుమతి పొందిన శ్రీ వాక్స్‌మన్ భారత్‌తో సహకరిస్తున్న అమెరికన్ సంస్థయే తాము స్ట్రెప్టోమైసిన్ కనుగొనే సందర్భంలో కూడా తమతో సహకరించిందని అన్నారు

శ్రీ టిలొన్నార్ ప్రసంగిస్తూ కర్మాగార నిర్మాణంలో భారతదేశం తీసుకున్న నియమాలను విషయంలో మరో భారీ పర్యతీసుకున్నదని అన్నారు.

ఇంతకుముందు హిందూస్థాన్ ఆంటిబయాటిక్స్ సంస్థ అధ్యక్షుడు శ్రీ డి. వి. సేఠ్నా ప్రసంగిస్తూ ఈ సంస్థ పిటమిన్ 'బి' తయారు చేసేందుకు కూడ ప్రభుత్వం అనుమతించిందని అన్నారు

హిందుస్థాన్ ఆంటిబయాటిక్స్ సంస్థ 'హైమైసిన్' అనే నూతన ఔషధాన్ని కనిపెట్టిందనీ ఈ ఔషధాన్ని గురించి పరిశోధనలలో అనుకూలమైన నివేదిక లందాయనీ ఆయన అన్నారు.

స్ట్రెప్టోమైసిన్ కర్మాగార సమూహానికి చెందిన పరికరాలను కార్మికులందరికీ ఇవ్వనున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. స్టీకర్ ప్రకటించారు

ప్రధాని నెహ్రూకు ఒక బంగారు పతకాన్ని బహూకరించగా ఆయన సంస్థ పక్షాన ఒక చెండి పతకాన్ని లాంఛనంగా ఒక కార్మికుని కందజేశారు నూతన కర్మాగారం ఇరవై మూడవకంగా 500 రూపాయల తక్కువ జీతం గల కార్మికులకు 7 రోజుల జీతం బోనస్‌గా ప్రకటించారు

ప్రారంభోత్సవానికి కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి అధ్యక్షత వహించారు. మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ్, ముఖ్యమంత్రి శ్రీ బి. వి. కాశన్, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షాలు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ముందు ప్రధాన మంత్రి అరగంటకాలం కొత్త కర్మాగారాన్ని దర్శించారు. 'అక్కడి అధికారులను వాకబు చేసి వివరించారు వారేమీ అర్థంకాలేదు అయినా తల ఊపారు అసలు వారెందుకు అవన్నీ తెలియాలి? ప్రధాన విషయాలు తెలుసుకునేందుకు నేనక్కడికి వెళ్ళాను' అని ప్రధాని ప్రారంభోత్సవసభసంగంలో అన్నారు ప్రధాని నైమ్స పట్టభద్రులు.

స్ట్రెప్టోమైసిన్ కర్మాగార ప్రారంభోత్సవానంతరం ప్రధాని నేటి సాయంత్రం 5-30 గంటలకు విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరారు

ప్రభుత్వ ఆర్థిక విధానంపట్ల ప్రతిపక్ష సభ్యుల కినుక

గవర్నరు వేసవి విశ్రాంతిభవన నిర్మాణంపై విమర్శ; అదనపు పద్దులపై చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 29: అనుబంధపు పద్దులపై జరిగిన చర్చలో ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని సభ్యులు విమర్శించారు.

ప్రజాపార్టీ నాయకులు శ్రీ కె. నాగిరెడ్డి విశ్వనాథం గారు 'అదనపు పద్దులను కేవలం అదనపు పద్దులుగానే వుండాలి గాని మామూలు బడ్జెట్‌తో పరిసమానంగా వుండేట్లు చేయకూడదని' అన్నారు.

అదనపు పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ, పార్లమెంటు కొండలపై గవర్నరు వేసవి విశ్రాంతి భవనాన్ని రు. 7 లక్షల ఖర్చుతో నిర్మించ దలచినందుకు శ్రీ విశ్వనాథంగారు ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు నివాసగృహాలు నిర్మించడానికి తగినంత సొమ్ము లేని తరుణంలో ఇటువంటి భవన నిర్మాణానికి తలపెట్టడం శోచనీయమన్నారు. మొదట భావించినట్లుగానే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థకు ఋణంగా మంజూరు చేయవలసిన రు. 7877 లక్షలు పెట్టుబడి ధనంగా యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించినందుకు విమర్శించారు రాష్ట్రానికి వచ్చే ప్రమాదాలు, ఉన్నత తాధికారుల ఖర్చుక్రింద రు. 15 వేల మంజూరు చేయాలనే ప్రతిపాదనపట్ల నిరసన తెలిపారు ఇంతకుముందు రు 29 వేలు ఈ ఖర్చుక్రింద మంజూరు చేశారన్నారు. ప్రణాళికా ప్రచారమనేది 'శుద్ధ దండుగని, దానిక్రింద జిల్లా ప్రధాన కేంద్రాలలో పరిసమాచార కేంద్రాలను నడపడంకోసం రు. 840 లక్షలు కేటాయించడాన్ని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల వ్యయాన్ని కూడా అంచనా వేయకనే, అదనపు పద్దులద్వారా రు 14 లక్షలు మంజూరుచేయమని సభవారిని కోరడం శోచనీయమని శ్రీ విశ్వనాథంగారు తెలియజేశారు.

సర్వోదయ సమ్మేళనానికి రు. 50 వేలు

శ్రీ గుంటూరు భాపనయ్య (కమ్యూ) పర్చను ప్రారంభిస్తూ, కొంతకాలం క్రిందట పశ్చిమ గోదావరిజిల్లాలో జరిగిన సర్వోదయ సమ్మేళనానికి ప్రభుత్వం 50 వేలు మంజూరు చేయడాన్ని విమర్శించారు. అధికవ్యయంతో కూడుకున్న గవర్నరు వేసవి విశ్రాంతి భవన నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ వంటి పేద రాష్ట్రం భరించలేదన్నారు. బంజరు భూముల పంపిణీ వంటివి జరగాలని సూచించారు ప్రజోపయోగ విషయంలో హరిజనులకు తదితర వెనుకబడినజాతులకు ప్రాధాన్యమిస్తూ జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను శ్రీ బాపనయ్య సమర్థించారు.

శ్రీ వి. పి. మూర్తిరాజు (కాం) మాట్లాడుతూ సర్వోదయ సమ్మేళనానికి మంజూరు చేసిన సొమ్ము ఆధ్రాంతంలో రోడ్లు భాగు చేయడానికి, ఆ పథకాలకు పోజరయ్యే ప్రజలకు సౌకర్యాలను సమకూర్చడానికి మాత్రమే వెచ్చించారని తెలియజేశారు కదిలాల సమస్యకు పరిష్కారాన్ని యోచించడంలో మనప్రాష్ట్రానికి న్యాయమైన వాటాను కల్పించేటట్లు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు తమ పార్టీ పరిబుద్ధారు కాంగ్రెసు అగ్రతులుగా కూడా వున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు సర్వాంధ్రుల జిల్లాల అభివృద్ధి విషయంలో ఎట్టి సంకోచాలకు అవకాశం మిత్రవరని అభిప్రాయపడ్డారు. సర్కారు ప్రాంతమంతా పాలు తేనెలతో సస్యశ్యామలంగా నిండివుందనకోవడం పొరపాటని చెప్పారు. చారిత్రాలని నీటిసరఫరా, తదితర వసతులు కొంతతేడాతో వెనుకబడివున్న ప్రాంతాలుకూడా సర్కార్ లోకూడా వున్నాయని తెలిపారు. గోదావరి అనకట్టను కట్టడం చేయాలని కోరుతూ, దీని కొరకు ఋణా విత్తడానికి అక్కడి ప్రజలు సిద్ధంగా వున్నారని శ్రీ మూర్తిరాజు పేర్కొన్నారు.

మరాఠీ, కన్నడ భాషలలో బోధన

శ్రీ రామచంద్రరావు దేశపాండే (స్వతం) మెదక్ జిల్లా బారాయణఖేడ్ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలల్లో మరాఠీ-కన్నడ భాషలలో బోధన జరిగేట్లు చూడాలని కోరారు.

శ్రీ పి. సత్యనారాయణరాజు (కాం) మైనర్ ఇరిగేషన్ పనులను వెంటనే అమలు చేయాలని కోరారు.

శ్రీ పి. వి. చౌదరి (కాం) సమ్యనిషేధ ప్రధాన ఉద్యోగులే పూర్తిగా సాధించినట్లు కనపడటం లేదని, కొన్ని, అమలుచేసే బాధ్యతను పోలీసులకు అప్పగించాలన్నారు.

శ్రీ జి. సూర్యనారాయణ (కాం) 'దళారులను దద్దు చేసే శే గాని, కస్తులు ధరలను అదుపులో పెట్టలేమని చెప్పారు

శ్రీ కె. ఎల్. చౌదరి (కమ్యూ) బంజరుభూముల పంపిణీలో జాగు జరుగుతోందని ఆరోపించారు. రొంపేడు పథకం క్రింద సరిఅయిన కాలువలు త్రవ్వకానికి అవకాశాన్ని కల్పించలేదన్నారు.

శ్రీ కృష్ణమ రాజబహద్దూర్ మాట్లాడుతూ సర్కారుజిల్లాల ప్రజలలో తమ ప్రాంతాన్ని అభివృద్ధిచేస్తున్నారనే తలంపు కాకుండా చేయాలన్నారు.

భారత్ - చైనా సరిహద్దు సమస్య పరిష్కారం

షెరర్‌బక్ వ్యాఖ్య

బొంబాయి, మార్చి 29. చైనాపట్ల ప్రపంచధోరణి పక్షంగా మారేంతవరకు భారత్ చైనాల తగవులను పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగవని ప్రఖ్యాత అమెరికన్ రచయిత్రి, శ్రీమతి పెరల్ ఎస్. బక్ నేడిక్కడ భారత పత్రికారచయితల సంఘం యిచ్చిన విందులో ప్రసంగిస్తూ తెల్పారు.

ఇరుగుపొరుగు రాజ్యాలన్నీ తమతమ చైనాపట్ల పాతధోరణిలో మార్పేమీ రాలేదని భారత పరిపాలకులు దురాక్రమణ తెలియజేస్తున్నదని, ఎవరు ఎవరిపై దురాక్రమణ జరిపినా అది సహించరానివిషయమనినాడు తెల్పారు.

భారతి నాకా దళానికి యుద్ధనౌకలు నౌకలు వినియోగించే ఆయుధాలలో స్వయం పోషకం చేయడానికి యోచనలు జరుగుతాయి. ఇందుకు బ్రిటన్ యూరపుల సహాయం పొందదలుస్తున్నారు.

అణ్వస్త్రాల ఉత్పత్తి

యుగోస్లావియా విధానం ప్రకటన

బెల్గ్రేడ్, మార్చి 30. యుగోస్లావియా తాను అణ్వాయుధాలను తయారుచేయనని, మరొకరు యిసే పుచ్చుకోనని, అయితే యీ ఒడంబడికకు యితరులు కూడా కట్టుబడివుంటేనే అలా చేస్తానని సమితి ప్రధానకార్యదర్శికి పోయిన బోనుపారం ఒక లేఖ వ్రాసిందట ఈ విషయం యుగోస్లావియా విదేశాంగమంత్రి శ్రీ కొచా, పార్లమెంట్ నేడు వెల్లడిచేశారు.

ప్రకటన

భద్రపూర్ (ఒరిస్సా)లో ఆంధ్ర-పత్రిక, పవిత్ర వారపత్రిక, భారతులను వారి స్వాతంత్ర్యభాధ్యతపై విజ్ఞప్తి యింకొకసారి ప్రకటనకు శ్రీ ఉదయ నాథ్ మిశ్రా స్థానే శ్రీ జ. ఆదివారాయణ రెడ్డి 17-3-62 నుండి మా న్యూస్ పండితుగా నియమింపబడినారు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.



ఆగ్నేయ రైల్వే

1962 ఏప్రిల్ 1 వ తేదీనుండి అమలులోకి వచ్చు టైమ్ టేబిలులో మార్పులు

ఆగ్నేయ రైల్వేలో వివిధ పెక్షలలో రైలు కాపాసిటీ పనుల అభివృద్ధి కొరకు యుండుటచే ఆదనము పాసింజర్లు కాని జేసిన టైము టేబిలులో ముఖ్యమైన మార్పులు 1-4-62 తేదీనుండి అమలులోనికి వచ్చు టైము టేబిలులో తెచ్చుటకు గాని వీలుపడలేదు.

ఎలాగైనా కొన్ని ముఖ్యమైన అనుకొన్న టైము టేబిలు వివరములు యీ క్రింద యివ్వబడినవి.

(ఎ) రాంచీ-గోమా మరియు గోమా-బర్దవాన్ పాసింజరును కలిపి డైరెక్టుగా రాంచీ-బర్దవాన్ పాసింజరు అమలులోకి వచ్చును.

(బి) హౌరా-టాటానగర్‌లకు డైరెక్టు సర్వీసు కలుగజేయుటకు ప్రయత్నం ఉన్న హౌరా-మెజిదా 409 అప్ పార్సల్-పాసింజరు పాసింజరులోని పాసింజరు కోసిలు ఖర్గపూర్ వరకు పొడిగింపబడును.

(సి) అదనంగా అగ్రేస్థలములు యీ క్రింద విధముగా కలుగజేయబడుతుంది.

(1) 313 (అప్) హౌరా-గోమా పాసింజరు మూర్గ్రామ్‌వద్ద.

(i) S8 డవున్ మధుబా-హౌరా లోకల్ ఛేంగల్‌వద్ద.

(డి) 413 అప్ మరియు 414 డవున్ సుబా పాసింజర్లు టాటానగర్ వరకు మరియు టాటానగర్ నుండి పొడిగింపబడినవి.

మెయిల్, ఎక్స్‌ప్రెస్ మరియు కొన్ని ముఖ్యమైన పాసింజర్ల మార్పులు యీ క్రింద వివరింపబడినవి:

హౌరా - బొంబాయి మెయిల్స్ - ఎక్స్‌ప్రెస్‌లు

2 అప్	30 అప్			1 డవున్	29 అప్
18-30	10-00	పోక	హౌరా	రాక 10-45	15-50
17-30	12-45	రాక	జాజపూరు	పోక 11-30	13-55

హౌరా-మద్రాసుమెయిల్స్&హౌరా-హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లు

3 అప్	45 అప్			4 డవున్	46 డవున్
15-40	16-15	పోక	హౌరా	రాక 12-20	17-30
11-20	14-50	రాక	వాల్తేరు	పోక 16-10	18-50

హౌరా-పూరీఎక్స్‌ప్రెస్ / హౌరా-రాంచి ఎక్స్‌ప్రెస్

8 అప్	7 డవున్			83 అప్	84 డవున్
20-45	పోక హౌరా	రాక 07-45		20-25	పోక హౌరా రాక 05-35
09-00	రాక పూరీ	పోక 19-00		08-05	రాక రాంచీ పోక 16-35

టాటా-పాట్నా ఎక్స్‌ప్రెస్ / పాట్నా-మురీ-రాంచీ ఎక్స్‌ప్రెస్

88 అప్	87 డవున్			88 A అప్	87A డవున్
18-15	పోక టాటానగర్	రాక 09-50		18-50	పోక రాంచీ రాక 09-45
00-25	రాక గోమా	పోక 03-19		20-51	రాక మురీ పోక 07-10

గువా పాసింజర్లు / రాంచీ-బర్దవాన్ పాసింజర్లు

413 అప్	414 డవున్			339 అప్	340 డవున్
12-15	రాక గువా	పోక 15-15		06-10	పోక బర్దవాన్ రాక 21-55
07-45	పోక రాజ్‌ఖర్	రాక 20-05		12-42	రాక గోమా పోక 15-25
07-30	రాక స్వాన్	పోక 20-20		13-01	పోక రాక 15-05
06-10	పోక టాటానగర్	రాక 21-40		20-35	రాక రాంచీ పోక 08-25

హౌరా-సంబల్పూర్ పాసింజరు / హౌరా-పూరీ పాసింజరు

323 అప్	324 డవున్			317 అప్	318 డవున్
21-30	పోక హౌరా	రాక 06-45		21-40	పోక హౌరా రాక 05-15
13-30	రాక జర్సుగుడా	పోక 15-05		17-30	రాక పూరీ పోక 09-20
13-45	పోక	రాక 14-45			
15-45	రాక సంబల్పూర్	పోక 12-35			

హౌరా-గోమా పాసింజరు / హౌరా-టాటానగర్ పాసింజరు

313 అప్	314 డవున్			315 అప్	316 డవున్
08-05	పోక హౌరా	రాక 19-06		21-00	పోక హౌరా రాక 04-15
20-50	రాక గోమా	పోక 06-50		10-20	రాక టాటానగర్ పోక 14-45

జర్సుగుడా నాగపూరుపాసింజర



ఢిల్లీ వెంకటేశ్వర కళాశాలవార్షికోత్సవసభలో ప్రసంగిస్తున్న ఢిల్లీ విశ్వవిద్యాలయఉపాధ్యక్షులు శ్రీ సి. డి. దేశముఖ్. ఈ నెల 24 వ తేదీన జరిగిన ఈ సభలో కేంద్రమంత్రి డాక్టర్. సుబ్బరాయన్ హాజరై పాల్గొన్నారు.

వాకాడు హరిజన విద్యాసంస్థ

24 - వ వార్షికోత్సవం:

శ్రీ నాగయ్యగారికి సన్మానం

(స్వకీయ విలేఖరి)

గూడూరు, మార్చి 26: వాకాడు హరిజన విద్యార్థి ఉద్ధారకసంఘం వార్షికోత్సవం, స్వర్ణయ్య నేదురుమల్లి సీతమ్మ హ్మారక సన్మానసభ వైభవంగా జరిగాయి. విద్యార్థిసంఘం వార్షికోత్సవం ప్రఖ్యాతి సినిమానటుడు శ్రీ చిత్తూరు వి. నాగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంలోనే వారికి శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు సన్మానం కూడా చేశారు. ఇదే హాలులో ఎల్లసిరిఫిల్మ్స్ హైస్కూలు 11 వ వార్షికోత్సవం కూడా శ్రీ రెడ్డిల లక్ష్మీవరహారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది

ఈ సభలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. మోజస్ వర్ణిస్తూ శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు దైవ చింతన, ధార్మిక జిజ్ఞాసతో చేస్తున్న హరిజనసేవ విద్యాభివృద్ధి కృషిని ప్రశంసించారు. తర్వాత జాతీయ కవి శ్రీ తిరువారెడ్డిగారిని కాశ్మీరు శాలువతో శ్రీ బాలకృష్ణారెడ్డి సన్మానించారు. ఆకలి ఆకులుగా కొన్ని గీతికలు ఆలపించారు. కొత్తపాళెం శాఖా వారు భోజన వసతి గృహ విద్యార్థి సంఘం వారు తదితరులు శ్రీ బాలకృష్ణారెడ్డి గారికి స్వాగత పత్రాలు సమర్పించారు. శ్రీమతి జజ్జాడ పద్మావతి "అభినందన గుప్పెట"లోని కొన్ని విషయాలు చదివి వినిపించారు. హైస్కూల్ పిల్లలు శ్రీ జాన్ విజయకుమారు వారికి నివేదికను సమర్పించారు. విద్యార్థి విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనాలు చేశారు.

తర్వాత శ్రీ చిత్తూరు వి. నాగయ్యగారికి సన్మానం జరిగింది. కాశ్మీరు శాలువతోను 116 రూ. లతోను శ్రీ బాలకృష్ణారెడ్డి వారిని సన్మానించారు. కొత్తగా తర్ఫీదు చేసిన విద్యార్థుల బ్యాండుసంగీతం మనోజ్ఞంగా వినిపించారు. మంచాలని ప్రతిపాదిత శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారు శ్రీ నాగయ్యగారి ఉదార జీవిత చరిత్రను సభ్యులకు వివరించారు. సిద్ధమస్తుడైన నటుడు కనకపోతేనగా, నేనవగా ప్రజాహృదయాన్ని ఆయన చూరగొన్నారు గోపన్నగా కూడా ప్రజలకు దర్శనమివ్వాలనే ప్రయత్నంలో వున్నారని వివరించి, భగవంతుడు వారి మనోభీష్టాన్ని తీర్చాలని కోరుతున్నామని చెప్పారు ఇలాంటి కళోపాసకునికి శ్రీ బాలకృష్ణారెడ్డి తన తల్లి సీతమ్మ హ్మారక సన్మాన సభలో గౌరవించడం "బంగారానికి తావి" అబ్బినట్టుగా వుందన్నారు.

సన్మానానికి శ్రీ నాగయ్యగారు సమాధానం చెబుతూ మన ప్రభుత్వం ఇతర ప్రభుత్వాలలాగ కళారాధనకు ఆదరణ యివ్వడం లేదన్న అసంతృప్తి వ్యక్తం చేశారు శ్రీ బాలకృష్ణారెడ్డి గారిలాంటి ఉదారులు నెలకొల్పిన విద్యాలయాలు పెలకొలది విద్యార్థినీ, విద్యార్థులకు సహాయపడటం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తున్నదంటూ సన్మాన సభ 116 రూ.లను విద్యార్థులకే తన రీతిని వినియోగించాలని కోరుతూ శ్రీ రెడ్డిగారికి అందజేశారు. గాంధీజీ పలికినట్లుగా వుంటే ఈ సంస్థను చూసి ఎంతగా ఆనందించేవారో, అన్నారు వచ్చే రజతోత్సవంలో తానూ పాల్గొని శ్రీ రెడ్డిగారి కైలంచి శాన్ని ముద్రాసు ముఖ్యమంత్రిచే ఆవిష్కరింపజేస్తానన్నారు

ఈ ఉత్సవంలో గూడూరు సబ్-కలెక్టరు శ్రీ ఆర్. ఎం. శాస్త్రి, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు, శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జిల్లా అధికారులు జిల్లా ప్రముఖులు పెక్కుమంది పాల్గొన్నారు.

కాకినాడలో కొత్తగా లైట్లపన్ను విధింపు

మార్కెట్ ఆసీలు పరపాలకసంఘమే వసూలుచేయాలని నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, మార్చి 26: కాకినాడలో మార్కెటు ఆసీలు వసూలు కంట్రాక్టుద్వారా కాకుండా, పురపాలక సంఘ మేనేజరుగా వసూలుచేయాలని, లైట్లపన్ను, (అద్దెలపై అర్థశాతం పన్నులకు మూడికి అర్థరూపాయి చొప్పున) విధించాలని స్థానిక పురపాలక సంఘం తీర్మానించింది. కొయిర్మన్ శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షతన అత్యవసరంగా జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాలు చేశారు.

మార్కెటు ఆసీలు పురపాలక సంఘం వసూలు చేయాలని కమిషనరు శ్రీ పాయ్యరేల్ సూచించారు కంట్రాక్టర్లు కుమ్మక్కై అయి 1962-63 మార్కెటు ఆసీలు పాట 50 వేల రూపాయలకు తగ్గించారని తాను భావిస్తున్నట్టు కమిషనరు వివరించారు కమిషనరు ప్రతిపాదనను కౌన్సిలర్లు సమర్థించారు. మార్కెటురాబడి తగ్గిందని కంట్రాక్టర్లుచేసే వాదనను నిరాకరించి ప్రతిపాదనను అంగీకరించారు.

పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా అమలు జరగాలంటే పురపాలక సంఘం ఆదాయం పెరగాలని ప్రభుత్వం సూచించింది. లైటింగు పన్ను విధించాలని కమిషనరు సూచించారు. దీనిని ప్రతిపక్షసభ్యులు వ్యతిరేకించారు. అధికార పక్షసభ్యులు మద్దతు చూచారు అధికారపక్షం తరఫున క్రియాశీలురు కెండా అప్పారావు, కిలుం వరసింహారెడ్డి, కోటాపల్లి సత్యనారాయణరావు, ప్రతిపక్షం తరఫున పొన్నమండి రామచంద్రరావు, డా॥ ఎం. కె. విశ్వనాథం, వి. కె. రావు పాల్గొన్నారు చివరకు ఓటింగ్‌లో వ్యతిరేకంగా 9 మంది అనుకూలంగా 18 మంది వోటు చేశారు. ప్రతిపాదన ఆమోదించబడింది

లఘుపరిశ్రమల అభివృద్ధి సమస్యలు

కేంద్ర సలహామండలి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 25: లఘు పరిశ్రమలమండలి యీరోజు ఏప్రిలు 2 వ తేదీనుండి, మూడురోజులపాటు సమావేశం కానున్నది. లఘుపరిశ్రమల నిమిత్తము ప్రభుత్వంవారు చేసిన, చేస్తున్న అనేక పథకాలను పరిశీలిస్తున్నారు.

రెండో ప్రణాళిక అరంభమైన తర్వాత యీ లఘుపరిశ్రమల సంస్థలు మారు 8 లక్షల 80 వేల మందికి ఉపాధి కలిగించినట్లు అయా పరిశ్రమలకు చేశారు. రెండు సందర్భాలకూ యీ సంస్థలొక్క పథకరచనలకు పథకాలను వేసి ఇచ్చింది వీటిని జిల్లాస్థాయిలో కొన్ని లఘు పరిశ్రమలు వినియోగించుకున్నాయి

ఈ సంస్థలొక్క ప్రత్యేకశాఖ సుమారు 150 సమాలోచనలు తీసుకుంది 'రాష్ట్రాల పాయం' పథకం క్రింద లఘుపరిశ్రమలకు గాను యిప్పుడు యిస్తున్న పాయం కూడా పెరుగుతున్నది. (96 -62) లో తొలి అరు నూరాలలోనే 18 కోట్ల రూపాయల మేరకు రాష్ట్రాలు యీ లఘుపరిశ్రమలకు అడ్వాన్సులుగా యిచ్చాయి.

లఘు పరిశ్రమలకు ఆర్థిక పాయమిచ్చే స్టేటుబ్యాంకు కళ్ళ కోలా యిప్పుడు దేశవ్యాప్తంగా పని చేస్తున్నది. 211 సంస్థలకంటే యీ పథకం పాయాన్ని పొంది వున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక సహకార సంస్థల వృద్ధి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపించారు ఒక నూరాయకంటే యిట్టి సహకార సంస్థలను ఎన్నుకుని వీటికి ప్రోత్సాహమివ్వ నిర్ణయించుకున్నారు.

రాష్ట్రవార్తలు

కోనూరులో పశుప్రదర్శనం

బండి, బండ, అందములలో పోటీలు, బహుమతులు

బందరు, మార్చి 28 ఈ నెల 18 నుండి కృష్ణాజిల్లా, దివిసీలాకోనూరు గ్రామంలో జరుగుచున్న గ్రామ్య తృతీయ పశుప్రదర్శన పోటీలు నిన్నటితో పూర్తయినాయి. ఆరు ఎకరాల స్థలంలో బ్రహ్మాండమైన పందిళ్ళలో జరిగిన ఈ ప్రదర్శనాలకు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి 60 జతల ఎడ్లు వచ్చి బండ, బండి, అందముల పోటీల్లో పాల్గొన్నాయి ప్రతిరోజు అనేక గ్రామాలనుండి ప్రేక్షకులు పలసంఖ్యలో వచ్చి వీటిని చూచారు.

బహుమతీ ప్రధానోత్సవ సభకు, కోనూరు పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ గుర్తికొండ గోపాలరావు అధ్యక్షతన వహించారు పల్లపల్లి రాజు (ఆరోగ్య శాఖామంత్రి) పుచ్చలపల్లి పల్లపల్లి సమితి ప్రసిడెంటు శ్రీ శ్రీమంతుయార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహుమతులు పంచారు

'బండి'లో శ్రీ కవికంటి రామలింగయ్య (పరహాపురం), పట్టిపాటిసుబ్బారావు (మూదూరు), తాతినేని శ్రీరాములు (మెంబ్య), రావి పాంబిపరావు (మూల్పూరు), సుమ్మడి వీరయ్య(పరహాపురం), 'బండ'లో శ్రీ కపగాల సత్యనారాయణ (అయ్యపాలెం), కొవూరి సీతారామయ్య(కోటపాలెం)గారి ఎడ్లకు పీఠ్ఠాలు లభించాయి.

శ్రీ గొగిశేని వెంకటానయ్య ప్రసంగానంతరం శ్రీ గొగిశేని వెంకటేశ్వరరావు అభినందనాలతో ప్రదర్శనోత్సవం పూర్తయింది.

కొయిటాడవద్ద బస్సు ప్రమాదం

ఇద్దరి మృతి

పర్లాకిమిడి, మార్చి 26: 26 వ తేది ఉదయం కాశీపట్టణం-పాంపేటలమధ్య కొయిటాడవద్ద బస్సుబోల్తాపడిన ఘటనలో ఇద్దరు ప్రయాణీకులు (ఒక స్త్రీ, ఒక పురుషుడు) మరణించారు 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు కోడ్డు గతికలమాలంగా బస్సుపడుండు భాగాన ఒకవైపు స్ప్రింగ్ పట్టి విరిగిపోయి, బస్సుచక్రం మడ్‌గార్డుకు ఆనుకుందట. బస్సు కోరుగా వొత్తున్నంగున బోల్తా కొట్టిందని తెలుస్తున్నది.

పోలీసులు డ్రైవరును అరెస్టుచేసి, బస్సుకు వ్యాధీనంలో ఉంచుకొని దర్యాప్తు జరుపుతున్నారని తెలుస్తోంది.

చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు స్కీమ్

రావుకుప్పం సమితి ప్రాంతంలో అమలు

రావుకుప్పం, మార్చి 27. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు చిత్తూరుజిల్లాలో పైలట్ ప్రాజెక్టు పథకంను అమలుజరుపుటకు రావుకుప్పం పంచాయతీ సమితి ప్రాంతంను ఎన్నుకున్నారు

జిల్లాకలెక్టరు శ్రీ వి. కె. రావు అధికారుల వెంట రాగా సమితి ప్రాంతంలో పర్యటించారు. రావుకుప్పంకు మూడు మైళ్ళలోని ముద్దలకుంటయందు 500 ఎకరాల్లో సహకార వ్యవసాయము, 100ఎకరాలలో విత్తనాలఉత్పత్తి కేంద్రమును స్థాపించు విషయమును పరిశీలించి తగు పథకమును అమలు జరుపుటకు కలెక్టరు సుముఖమును ప్రకటించారు ఈసందర్భంగా రు 46 వేల ఖర్చుతో నిర్మింపనున్న కార్యాలయ భవనమునకు శంకుస్థాపన చేశారు. ఆవగానూరులో నిర్మింపబడనున్న పశువుల భవనానికి కూడా శంకుస్థాపన చేశారు.

హైవేస్ ఉద్యోగుల సంఘసమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 29: హైవేస్ పనివారల వేతనాలలో తగిన మార్పులు చేసేందుకు వెంటనే తగు తీసికోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై తీర్మానించింది.

సంఘ కార్యవర్గసభ్యుడు శ్రీ వి. విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు గత సమావేశం నాటినుంచి పరిస్థితిని సమీక్షించారు.

నేడు పెరిగిన జీవన ప్రమాణానికి సమానంగా పనివారల జీతాలను పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని విన్నవించేందుకు వీరికి హనుమంతరావు సంఘనిధులనుండి కొంత డబ్బు కేటాయించి నిర్ణయిస్తూ చేసిన ఉత్తర్వును సైతం ప్రభుత్వం అమలు జరుపకపోయినందుకు సంతాపాన్ని వెలిబుచ్చారు.

సంఘ వార్షిక సమావేశాన్ని విజయవాడలో మే నెల 12, 13 తేదీలలో ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.

భారతదేశానికి విదేశాలనుంచి 1961 లో వచ్చిన యాత్రీకులసంఖ్య 62,959, అందులో ముప్పాతికవంతులవంతి అమెరికానుంచి వచ్చారు. విదేశ యాత్రీకులలో సగంమంది విలాసార్థం వచ్చినవారుగా వున్నారు.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.